

పవన్ కళ్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో ఆలోచన మొదలైంది: బండి సంజయ్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరిస్తున్నారు: పల్లా శ్రీనివాస్

సంపుటి : 03 సంచిక : 275 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 17-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే: జమ్ముకశ్మీర్ డీజీపీ



ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు చెందిన అనుబంధ సంస్థ

ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ

జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి.. ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!



తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

## గంగా నదిలానే బీజేపీ విజయం కూడా.. బీహార్ లో గెలుపుపై మోదీ కీలక వ్యాఖ్యలు

గంగా నది బీహార్ మీదుగా బెంగాల్ కు పారుతుందన్న ప్రధాని

బీహార్ లో బీజేపీ గెలుపు బెంగాల్ లో విజయానికి మార్గం సుగమమని వెల్లడి

పార్టీ కార్యకర్తలే బీజేపీకి బలమన్న మోదీ



"గంగా నది బీహార్ మీదుగా పశ్చిమ బెంగాల్ కు పారుతుంది.. ఆ నదిలాగానే బీజేపీ విజయం కూడా.." అంటూ ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం తర్వాత ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మోదీ పాల్గొన్నారు. పార్టీ ఆఫీసుకు వచ్చిన మోదీకి మిగతా.. 2లో

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..

జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు



సమావేశానికి హాజరైన భట్టి, మహేశ్ గౌడ్

జూబ్లీహిల్స్ విజయం, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపైనా చర్చ

## విశాఖ సీఐఐ సదస్సు అతిథుల కోసం నోరూరించే వంటకాలు...



వివరాలు 2లో..

విశాఖ సీఐఐ సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విందు భోజనాలు

దేశ, విదేశీ ప్రతినిధులను ఆకట్టుకున్న సంప్రదాయ ఆంధ్రా వంటకాలు

గుంటూరు కోడి కూర, బొమ్మిడాయిల పులుసు వంటి 20కి పైగా వెరైటీలు

రెండు రోజుల సదస్సు కోసం విడివిడిగా భారీ మెనూ ఏర్పాటు

ఏపీ ప్రభుత్వ ఆతిథ్యంపై అతిథుల నుంచి ప్రశంసల వర్షం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కేవలం పారిశ్రామిక ఒప్పందాలకే కాకుండా, అద్భుతమైన ఆతిథ్యానికి కూడా వేదికగా నిలిచింది. ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతున్న ఈ సదస్సుకు హాజరైన దేశ, విదేశాలకు చెందిన సుమారు 3,000 మంది ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ ఆతిథ్యంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా, ఆంధ్ర సంప్రదాయ వంటకాలతో ఏర్పాటు చేసిన విందు ఈ సదస్సుకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నోరూరించే వెజ్, నాన్‌వెజ్ వంటకాలను రుచి చూసిన అతిథులు, ఏపీ రుచులకు మంత్రముగ్ధులయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, తెలుగు వారి సంస్కృతిని, సంప్రదాయాలను, ముఖ్యంగా ఇక్కడి వంటకాల మిగతా.. 2లో

## ఓటు హక్కు: జెన్ జెడ్ యువతకు నటుడు విజయ్ కీలక సందేశం



వీడియోను విడుదల చేసిన నటుడు విజయ్

ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచన

రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటి అన్న విజయ్

ఎస్ఐఆర్ అంశంలో ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజలలో గందరగోళం నెలకొందని టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రజలు, ముఖ్యంగా జెన్-జెడ్ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఇంధన రంగానికి సైబర్ కవచం..

వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



వివరాలు 2లో..

- ఏపీ ఇంధన రంగంలో కొత్త శకం
- విద్యుత్ వ్యవస్థల భద్రతకు ప్రత్యేక కేంద్రం
- విద్యుత్ వ్యవస్థల రక్షణకు సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు
- ఏఐ టెక్నాలజీతో విద్యుత్ పంపిణీ నష్టాలు తగ్గిస్తామన్న సీఎం చంద్రబాబు
- డేటా సెంటర్లకు తక్కువ వ్యయంతో విద్యుత్ అందించడమే లక్ష్యమన్న మంత్రి లోకేశ్

# ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామికండి

- రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటల్ పోర్ట్‌ఫోలియో విస్తరణ అంశాలపై చర్చ
- అబుదాబి తరహాలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం
- చంద్రబాబు నాయుడు ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోను కోరారు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజులో భాగంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం
- రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు



: డేటా సెంటర్.. ఏఐ.. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇలా అన్ని రంగాల్లో ఆంధ్ర ప్రదేశ్ ముందుకెళ్తోంది. అబుదాబి తరహాలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అందుకు మీరు భాగస్వాములు కావాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ మిగతా.. 2లో

## ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కళ్యాణ్ సీరియస్



విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్

ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం

నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక

పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ

కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం

# తెలంగాణ రైజింగ్ 2047 : దార్శనిక పత్రం యొక్క సమగ్ర వివరణ

- తెలంగాణ రైజింగ్ 2047 యొక్క ప్రధాన లక్ష్యాలు ఏమిటి?
- తెలంగాణ భవిష్యత్తు రోడ్ మ్యాప్ లోని నాలుగు కీలక అంశాలు ఏవి?
- తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్‌లో పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల లక్ష్యాలు
- తెలంగాణ భవిష్యత్తు రోడ్ మ్యాప్




తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి, అంటే భారత స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయ్యే నాటికి, దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన మరియు సంపన్నమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మహత్తర లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047' అనే దార్శనిక పత్రాన్ని ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ రోడ్ మ్యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం మిగతా.. 2లో

## 'కర్మ ఈజ్ బ్యాక్' అని నీ సొంత చెల్లి చెబుతోంది: కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత ఆగ్రహం



చింత చచ్చినా పులుపు తగ్గలేదన్నట్లు కేటీఆర్ తీరు ఉందన్న ఆది శ్రీనివాస్

జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా అహంకారం తగ్గలేదని విమర్శలు

జూబ్లీహిల్స్ ప్రజల ముందు బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని వ్యాఖ్య

"కర్మ ఈజ్ బ్యాక్" అని స్వయానా మీ చెల్లెలు చెబుతున్నారని, మీ బతుకు, మీ పార్టీ బతుకు గురించి కనీసం ఆమె చెబుతుంటే అయినా తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది



- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ

జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

అఖండ భూమి

సోమవారం 17-11-2025

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే: జమ్ముకశ్మీర్ డీజీపీ

మొదటి పేజి తరువాయి

ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు. డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్ము కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి.. ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!

తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు. విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ.. జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కలో కాంగ్రెస్ విజయం సాధించిన మరు సటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. ప్రధా నంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూ హాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసం తృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గంగా నదిలానే బీజేపీ విజయం కూడా.. బీహార్ లో గెలుపుపై మోదీ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అగ్రనేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ మోదీని గజమాలతో సత్కరించారు. అనంతరం నరేంద్ర మోదీ పార్టీ నేతలు, కార్యర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్యకర్తలే బీజేపీకి బలమని పేర్కొన్నారు. 'మీ ఆశలే నా ఆశయాలు, మీ కలలే నాకు స్ఫూర్తి, పార్టీకి మీరే బలం' అంటూ కార్యకర్తలపై పొగడ్తల వర్షం కురిపించారు. బీహార్ లో బీజేపీ సంచలన విజయానికి కార్యకర్తల నిర్విరామ కృషే కారణమన్నారు. గంగా నది బీహార్ నుంచి బెంగాల్ కు ప్రవహిస్తుందని, బీహార్ లో బీజేపీ విజయం బెంగాల్ లో పార్టీ విజయానికి మార్గం చూపుతోందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క బెంగాల్ మాత్రమే కాదు, ఈ విజయం దక్షిణాది రాష్ట్రాల్లోనూ పార్టీని విజయతీరాలకు చేర్చేలా కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని మోదీ చెప్పారు. బీహార్ లో జంగిల్ రాజ్ పాలనను అంతమొందించినట్లే పశ్చిమ బెంగాల్ లోనూ జంగిల్ రాజ్ ను తరిమికొట్టాలని అక్కడి బీజేపీ కార్యకర్తలకు మోదీ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇప్పటి నుంచే రంగంలోకి దిగాలని పార్టీ కార్యకర్తలకు మోదీ సూచించారు.

## ఓటు హక్కు: జెన్ జెడ్ యువతకు నటుడు విజయ్ కీలక సందేశం

మొదటి పేజి తరువాయి

ఎస్ఐఆర్ తర్వాత నవీకరించబడిన ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటని విజయ్ పేర్కొన్నారు. ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరమని అన్నారు. ఓటు హక్కు లేకపోతే మన ప్రజాస్వామ్యం అసంపూర్ణమే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ నేపథ్యంలో చాలామంది తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటరు జాబితాలో మన పేర్లు కనిపిస్తేనే ఓటు వేయగలమని గుర్తుంచుకోవాలని సూచించారు. తమిళనాడులో 6.36 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, కానీ ఎస్ఐఆర్ ప్రక్రియను నెలలోపు ఎలా పూర్తి చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన చాలామందికి ఫారమ్‌లు అందలేదని అన్నారు. అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. భౌతిక ఫారమ్ అందుకోలేని వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్పుడే ఓటరు జాబితాలో మన పేరు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువత ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరగవచ్చని ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జెన్ జెడ్ ఓటర్లు నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని, అందుకే వారికి జాబితాలో చోటు లేకుండా ప్రయత్నాలు చేయవచ్చని అన్నారు. ఓటు అనేది అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య సాధనమని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్బోధించారు. మన ఓటు మన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. "జెన్ జెడ్ ఒక శక్తి. వారు అప్రమత్తంగా ఉండాలి. అంతా మంచి జరుగుతుంది. విజయం ఖాయం" అని విజయ్ తన వీడియోను ముగించారు.

## ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్



విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్ఠంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## ఇంధన రంగానికి సైబర్ కవచం.. వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం

మొదటి పేజి తరువాయి

ఇంధన భద్రత, సైబర్ రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను పటిష్ఠం చేయడంతో పాటు, వాటికి సైబర్ దాడుల నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యంగా 'సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్' (%జజుజ=జ%) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. విశాఖపట్నంలో శనివారం జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) మధ్య ఈ కీలక ఒప్పందం కుదిరింది. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా ఇంధన రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, సైబర్ భద్రతా ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఇంధన రంగంలో సాంకేతికత వినియోగం ఎంత ముఖ్యమో, సైబర్ రక్షణ కూడా అంతే కీలకమని ఉద్ఘాటించారు. "ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే, విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే కాదు, దానిని ప్రజలకు అతి తక్కువ వ్యయంతో, సురక్షితంగా అందించడం కూడా ప్రభుత్వ బాధ్యత. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలను గణనీయంగా తగ్గించాలి. అప్పుడే ఈ రంగంలో సుస్థిరత సాధ్యమవుతుంది" అని ఆయన వివరించారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగానికి విద్యుత్ అత్యవసరమని, పెరుగుతున్న డిమాండ్‌కు అను



గుణంగా వికేంద్రీకృత ఉత్పత్తి విధానాలపై దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. "ఎక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. తద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చవచ్చు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగ వంతం చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి వినియోగాన్ని పెంచిన అనుభవం మాకుంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో, భవిష్యత్ అవసరాలకు తగ్గ ట్టుగా ఇంధన వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తిపై చంద్రబాబు దృష్టి సారించారు: మంత్రి నారా లోకేశ్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందన్నారు. "విశాఖకు 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను తీసుకురావాలన్న మా కల సాకారమైంది. అయితే, ఇలాంటి డేటా సెంటర్లకు నిరంతరాయంగా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించడం ఒక పెద్ద సవాలు. అధిక ధరలకు విద్యుత్‌ను అందిస్తే పెట్టుబడులపై ప్రభావం పడుతుంది. అందుకే సీఎం చంద్రబాబు ఆధునిక టెక్నాలజీతో తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించారు. ఈ రోజు ఏర్పాటు చేస్తున్న సైబర్ రెజిలియన్స్ సెంటర్, మన విద్యుత్ వ్యవస్థలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది" అని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ తరుణంలో మన విద్యుత్ గ్రిడ్లు, వ్యవస్థల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వ ముందుచూపును ప్రశంసించారు. "ఏఐ వంటి సాంకేతిక విప్లవం చోటుచేసుకుంటున్న ఈ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అనేది అత్యంత కీలకమైన అంశం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవడం అభినందనీయం. భారత్‌లో ఇంధన రంగంలో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఇలాంటి భద్రతా కేంద్రాలు ఎంతో అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047 : దార్శనిక పత్రం యొక్క సమగ్ర వివరణ

మొదటి పేజి తరువాయి

కేవలం ఆర్థిక వృద్ధి సాధించడం మాత్రమే కాదు, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం, సామాజిక సమానత్వాన్ని సాధించడం మరియు పారదర్శకమైన పాలన అందించడం.

బృహత్తర ఆర్థిక లక్ష్యం

ఈ దార్శనిక పత్రంలో అత్యంత ముఖ్యమైన అంశం ఆర్థిక వృద్ధి. తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో, 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవడాన్ని మధ్యకాలిక లక్ష్యంగా నిర్ణయించారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో విపరీతమైన పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక ఆర్థిక మరియు పారిశ్రామిక విధానాలు రూపొందించనున్నారు. రాష్ట్రంలో వ్యాపారం చేయడానికి అను కూలమైన వాతావరణాన్ని మరింత మెరుగుపరచడం ద్వారా అంత ర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించాలని ప్రణాళికలు రచిస్తున్నారు.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు హైదరాబాద్




అభివృద్ధి

తెలంగాణ అభివృద్ధికి కీలకమైన హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా మార్చడంపై ఈ రోడ్ మ్యాప్ ప్రత్యేక దృష్టి సారిస్తుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 3,000 ఎకరాలలో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ' ని నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. అలాగే, నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి మెట్రో రైలు ప్రాజెక్టుల విస్తరణ, 201 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాన్ని వేగవంతం చేయడం వంటి కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ముఖ్యంగా, మూసీ నది పునరుద్ధరణను ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా చేపట్టి, హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా, పచ్చదనంతో నిండిన 'కార్బన్-జీరో' నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రజల సంక్షేమం మరియు భాగస్వామ్యం

సంక్షేమ రంగంలో, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా కొనసాగిస్తూనే, అందరికీ ఉచిత విద్య మరియు ఉచిత ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. సామాజిక అసమానతలను తగ్గించి, ప్రతి పౌరుడికి స్థిరమైన జీవనోపాధి మరియు నివాసం కల్పించడం ప్రధాన లక్ష్యం. పాలనా పరంగా, ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ను పెంచాలని, అద్భుతమైన ఇ-గవర్నెన్స్ వ్యవస్థను అమలు చేయాలని ఈ పత్రం నిర్దేశిస్తుంది. ఈ దార్శనిక పత్రాన్ని కేవలం ప్రభుత్వం తయారు చేయకుండా, ప్రజల ఆశయాలు మరియు సూచనలు తెలుసుకోవడానికి 'సిటిజన్ సర్వే' నిర్వహించడం ద్వారా ప్రజా భాగస్వామ్యంకు ఈ రోడ్ మ్యాప్‌లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. డిసెంబర్ 8వ తేదీన ఈ పత్రాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

## విశాఖ సీఐఐ సదస్సు అతిథుల కోసం నోరూరించే వంటకాలు...

మొదటి పేజి తరువాయి

గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విందును ఏర్పాటు చేసింది. తొలిరోజు, రెండోరోజు వేర్వేరు మెనూలతో అతిథులను ఆకట్టుకుంది. మొత్తం 20కి పైగా రకాలతో కూడిన వంటకాలను వడ్డించారు. విశాలమైన మూడు హాళ్లలో ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లను జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ స్వయంగా పర్యవేక్షించారు. అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు టీ, కాఫీలను అందుబాటులో ఉంచారు.

ప్రత్యేక ఆకర్షణగా 'ఆంధ్ర డెజర్ట్ కౌంటర్'

ఈ విందులో 'ఆంధ్ర డెజర్ట్ కౌంటర్' అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో అచ్చ తెలుగు సంప్రదాయ పిండివంటలైన అరిసెలు, తీపి కాకినాడ కాజా, నోట్లో వేస్తే కరిగిపోయే పూతరేకులను ఉంచారు. విదేశీ ప్రతినిధులు ఈ స్వీట్లను ఎంతో ఇష్టంగా ఆరగించారు.

తొలిరోజు విందు మెనూ ఇదే



శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విందులో వడ్డించిన వంటకాల జాబితా ఇక్కడ ఉంది. నాన్ వెజ్: గుంటూరు కోడి వేపుడు, బొమ్మిడాయిల పులుసు, రొయ్యల మసాలా, హైదరాబాద్ మటన్ దమ్ బిర్యానీ, చికెన్ పలావ్, గ్రిల్డ్ ఫిష్. వెజ్: ఉలవచారు, పన్నీర్ బటర్ మసాలా, మష్రూం క్యాప్సికం కర్రీ, ఆలూ గార్లిక్ ఫ్రై, క్యాబేజీ మటర్ ఫ్రై, వెజ్ పలావ్, మెంతికూర-కార్న్ రైస్, టొమాటో పప్పు, బీట్‌రూట్ రసం, మజ్జిగ పులుసు, రోటీ, కుల్చా, వెజిటబుల్ థాయ్ బాసిల్ నూడుల్స్.

ఇతరాలు: గోబీ ఆవకాయ, నెయ్యి, వడియాలు, ద్రాక్ష పండ్ల పచ్చడి, చల్ల మిర్చి.

స్వీట్స్: కాలా జామున్, జున్ను, కట్ ఫ్రూట్స్, ఐస్ క్రీం, పేస్ట్రీలు.

రెండో రోజు మెనూ విశేషాలు

శనివారం కూడా అతిథుల కోసం భారీ మెనూను సిద్ధం చేశారు.

నాన్ వెజ్: గోంగూర రొయ్యల కూర, చేప ఫ్రై, మటన్ పలావ్, ఆంధ్రా చికెన్ కర్రీ, ఎగ్ మసాలా.

వెజ్: వెజ్ బిర్యానీ, క్యారెట్ బీన్స్ కొబ్బరి ఫ్రై, కరివేపాకు రైస్, కడాయ్ పన్నీర్, వంకాయ మెంతి కారం, బెండకాయ%-%జీడిపప్పు ఫ్రై, ఉలవచారు క్రీం, పప్పుచారు, మిరియాల రసం, మజ్జిగ పులుసు, బటర్ నాన్, రుమాలి రోటీ.

స్వీట్స్: డబుల్ కా మీఠా, బ్రౌనీ, అంగూర్ బాసుంది, గులాబ్ జామ్, ఐస్‌క్రీం, కట్ ఫ్రూట్స్. ఈ రుచికరమైన విందుతో ఏపీ ప్రభుత్వం కేవలం పారిశ్రామిక రంగంలోనే కాకుండా, తమ ఘనమైన సంస్కృతిని, ఆతిథ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలోనూ విజయం సాధించిందని పలువురు ప్రశంసించారు.

## ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామికండి

మొదటి పేజి తరువాయి

స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోను కోరారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజులో భాగంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాకినాడ లేదంటే మూలపేటల్లో ఎల్జీ కెమ్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ప్రతిపాదించారు. ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ కు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. టెక్నాలజీ రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్న ఆంధ్రప్రదేశ్ లో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీ..**

ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ గ్రూప్ అట్మాస్పియర్ కోర్ దక్షిణాసియా ఎండీ సౌవగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటల్ పోర్ట్‌ఫోలియో విస్తరణ అంశాలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇఫ్కో చైర్మన్ దిలీప్ నసూభాయ్ సంఘానీతో సమావేశమై గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం పర్యాటక రంగంలో ప్రముఖ సంస్థ కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈవో జుర్గెన్ బైలామ్‌ను సీఎం కోరారు.

## 'కర్మ ఈజ్ బ్యాక్' అని నీ సొంత చెల్లి చెబుతోంది: కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత ఆగ్రహం

మొదటి పేజి తరువాయి




హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చింత చచ్చినా పులుపు తగ్గనట్లుగా కేటీఆర్ పరిస్థితి ఉందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటికీ ఆయనలో అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రజలు ఛీకొట్టి 12 గంటలు కాకముందే మీడియా ముందుకు వచ్చి తన బలుపును చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ గుర్తును గాడిదపై ఎక్కించి ఊరేగించామా అంటూ అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఓటర్ల ముందు కేటీఆర్, బీఆర్ఎస్ గిమ్మిక్కులు చిత్తయ్యాయని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం, ఫేక్ సర్వేలతో మైండ్ గేమ్ ప్లే చేసినా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఒక్క ఎన్నికలో కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ అంటున్నారని, కానీ అసెంబ్లీ ఎన్నికలు మొదలు ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌ను చిత్తు చేశామని అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. నోరు మూసుకుంటే కొన్నాళ్లైనా బీఆర్ఎస్ తెలంగాణలో బతుకుతుందని, లేదంటే కేటీఆర్ నోటిమాటకే బీఆర్ఎస్ మట్టికరుస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

మొదటి పేజి తరువాయి

తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

### స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు మాటలను వక్రీకరిస్తున్నారు: పల్లా శ్రీనివాస్

ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తూ ప్రజలను, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానిని లాభాల బాట పట్టించేందుకే చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, "నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితోనే కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.11,400 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తరపున నీరు, విద్యుత్, పన్నుల రూపంలో మరో రూ.2,600 కోట్లు కలిపి దాదాపు రూ.14,000 కోట్ల ఆర్థిక సాయం అందింది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు ఈ స్థాయిలో అండగా నిలిచిన దాఖలాలు లేవు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కార్మికులు, నిర్వాసితుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వివరించారు.

### పవన్ కల్యాణ్ వల్ల ఇతర మతాల్లోకి వెళ్లిన హిందువుల్లో ఆలోచన మొదలైంది: బండి సంజయ్

రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తీక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఐక్యతే అభివృద్ధికి బలమైన పునాది, డాక్టర్ చల్లా



**ఆలమూరు, నవంబర్ 16(అఖండ భూమి న్యూస్):** కొత్తపేట కాపు వన సమారాధన ఘన విజయం. కొత్తపేట బండారు బులిసత్యం%-%చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కాపు వన సమారాధన వేడుకలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులతో పాటు హాజరు అయ్యి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఈ కార్యక్రమం కాపు సంఘ అభ్యుదయానికి ఐక్యత అవసరమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు అని డాక్టర్ చల్లా అన్నారు, పెద్ద సంఖ్యలో, నాయకులు ,సంఘ సభ్యులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు అని ఐక్యతే సంఘ అభివృద్ధికి బలమైన పునాది అని, అందరూ కలసి ముందడుగు వేయాలన్నారు. ఈ వేదిక ద్వారా కొత్తపేట కాపు సంఘం ఉమ్మడి శక్తిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమం కొత్తపేటతో పాటు పరిసర ప్రాంతాలకూ ఒక ప్రేరణగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా భూషణం, చల్లా సుధీర్ కుమార్, డీపీ రావు, గంటా వీర్రాజు,నార్గని సెంథిల్ కుమార్,చల్లా ఫాలోవర్స్ పాల్గొన్నారు.

# మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ దరఖాస్తుల ఆహ్వానం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి స్పాట్ ప్రవేశం కొరకు ఇంటర్ ఉత్తీర్ణులైన (చెరకోరే ) విద్యార్థినీనులకు ఈ నెల 17 నుంచి 20 వరకు దరఖాస్తులను నేరుగా ఇచ్చేందుకు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో బిఏ,(మెజర్ఎకనామిక్స్, మైనర్ పాలిటిక్స్) బీకాం (మెజర్ కంప్యూటర్స్, అప్లికేషిన్స్) బీఎస్సీ (మేజర్ ఫిజిక్స్, మైనర్ కెమిస్ట్రీ) బీఎస్సీ (మేజర్ జువాలజీ, మైనర్ బొటనీ) బీఎస్సీ (మేజర్ మ్యాథిన్స్, మైనర్ కెమిస్ట్రీ) గ్రూప్స్ కలవని తెలిపారు. ఈ కళాశాల ఆవరణ లో ఉచిత హాస్టల్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపన్యాసకులు బృందం చే భోధన చేయబడుతుందని ప్రకటించారు. ఆసక్తి గల విద్యార్థినిలు పైన తెలిపిన గ్రూపులకు నేరుగా కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఈ ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ చేరకోరే విధ్యార్థులు స్టడి, కులం, టెన్త్ , ఇంటర్, ఆధార్, ఇతర హర్హత గల సర్టిఫికెట్లు ను జరపర్చిదరఖాస్తులు చేయాలని కోరారు.

# నూతన వధూవరులకు గాదె మధుసూదన రెడ్డి శుభాకాంక్షలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పట్టణం వి కన్వెన్షన్ లో అంబటి మురళీకృష్ణ నాగరాజ కుమారి కుమార్తె చి:ల: సౌ మధు సాయి చి: హరేంద్ర సాయినాథ్ రిసెప్షన్ వేడుకల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి పాల్గొని వధూవరులనకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట గోవతోటి విజయ్ రాధా కృష్ణ దేగల రవి రెడ్డి తదితరులు ఉన్నారు

# నిజనిజాలను వెలికితీసే పత్రికలు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం నేడు జాతీయ 59 వ పత్రికా దినోత్సవం.



**యానం నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అక్షరమే ఆయుధంగా ప్రజాగళమే కలంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధిగా ప్రజాస్వామ్యానికి నిజాన్ని నిర్భయంగా ప్రపంచానికి వినిపిస్తున్న నాల్గవ స్తంభం పత్రికలు, జవాబుదారీతనం సమాచారంతో కూడిన నిర్ణయాధికారానికి విలువనిచ్చే నమాజంలో ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగినా వెలుగులోకి తీసుకురావడం వ్యవస్థలోని అంతరాన్ని ఎత్తిచూపడము స్వేచ్ఛాయుతమైన అపరిమితమైన పత్రికా వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన నాల్గవ స్తంభం.. పౌరులకు సమాచారాన్ని అందించడంలో అవినీతి తప్పులను బహిర్గతం చేయడంలో ప్రజలకు సమాజంపట్ల బాధ్యతలను గుర్తు చేయడంలో భారతదేశంలో దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామ్య దేశంగా తదుపరి ప్రయాణంలో పత్రికారంగం గణనీయమైన పాత్ర పోషించిన పత్రికలు.. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబరు 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసారు అప్పటి నుంచి ప్రతీసంవత్సరం నవంబరు 16 న దేశంలో బాధ్యతాయుతమైన స్వేచ్ఛా పత్రికా రంగానికి ప్రతీక,దానిని గౌరవించే వారందరూ ఈపత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటారు.. నేడు జాతీయ 59 వ పత్రికా దినోత్సవం

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న పంచాయతీ సెక్రటరీ నలగాటి.శివకోటేశ్వరరావు



**యర్రగొండపాలెం నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవలందించిన దోర్నాల పంచాయతీ సెక్రటరీ నలగాటి.శివ ఒంగోలులో జరిగిన మీటింగులో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.యన్. శివకోటేశ్వరరావు ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తారనే పేరుగాంచారు. దోర్నాల మేజర్ పంచాయతీలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. పచ్చదనం - పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సందర్భంగా శివకోటేశ్వర రావుకు ప్రజలు, అధికారులు పలువురు అభినందనలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని ఆదివారం పాండురంగపురంలోని గోల్డెన్ సాండ్స్ రిసార్ట్ వద్ద జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు

# సుశీల భౌతిక దేహం పై పూలమాలను వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్....





**యాదగిరిగుట్ట నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చెల్లేరు గ్రామానికి చెందిన గంధమల్ల సుశీల ఆదివారం నాడు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హుటాహుటిన సుశీల నివాసానికి వెళ్లి, ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఎన్ని బాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# వేగంగా చెముడులంక సర్వీసు రోడ్డు పనులు

**ఆలమూరు,నవంబర్ 16(అఖండ భూమి న్యూస్):** మడికిలో ఆక్రమణల తొలగింపు,ప్రారంభమైన డ్రైనేజీ నిర్మాణం.ప్రమాదాల నివారణకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి కూరగాయల మార్కెట్ నుంచి చొప్పెల్ల రైస్ మిల్లు వరకు నిర్మిస్తున్న సర్వీస్ రోడ్డు పనులు వేగవంతమయ్యాయి. కూరగాయల మార్కెట్ నుంచి ఈ నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న చోట్ల హొటల్స్,కూల్ డ్రింక్ షాపులు వంటి ఆక్రమణలు తొలగించారు. అలాగే కాంక్రీట్ డ్రైనేజీ నిర్మాణ పనులుకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ సర్వీస్ రోడ్డుకు ప్రధాన సమస్య చెముడులంక,గాంధీనగరం, మడికి సెంటర్లో ఎక్కువగా ఉంటుంది. అక్కడ షాపులు, ఇంటి యజమానులు తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం రావాలని పట్టుబడుతున్నారు. అయితే నేషనల్ హైవే అధికారులు మాత్రం 1999 సంవత్సరంలో నాలుగు లైన్లు రోడ్డుగా విస్తరించే సమయంలోనే ఈ సర్వీస్ రోడ్డుకు సంబంధించి భూ సేకరణ చేసినట్లు చెబుతున్నారు.దీనిపై అధికారులు ఈ వారంలో ఆయా గ్రామాలకు వచ్చి ఈ సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడతారని కాంట్రాక్టర్ ప్రతినిధులు చెబుతున్నారు. దీనికి సంబంధించి తమకు న్యాయం చేయాలంటూ చెముడులంక



శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో గృహ,షాపుల యజమానులు సమావేశం నిర్వహించారు. అవసరమైతే ఎలాంటి ఆందోళన చేయడానికైనా వెనకాడమని వారు స్పష్టం చేస్తున్నారు. అయితే కూరగాయల మార్కెట్ నుంచి మడికి పిల్ల కాలువ వరకు డ్రైనేజీ నిర్మాణకి పెద్దగా అంతరాయం ఉండదని చెప్పవచ్చు. అక్కడి నుంచి ఈ సమస్యలు అధికమవుతాయి. ఇదిలా ఉండగా సర్వీసు రోడ్డు,



డ్రెయినేజీ నిర్మాణంతో విద్యుత్ లైన్లు మార్చాల్సి ఉంది.ఇందుకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు రూ.3 కోట్లు అంచనాలు వేసారు.ఆ మొత్తం మంజూరు చేసి నిధులు కేటాయించారు. దీంతో రోడ్డు,డ్రెయినేజీ సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ లైన్లు మార్చడానికి ఆ శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

# గోకవరంలో బీజేపీ బలోపేతానికి మహోత్సాహంగా భారీ బైక్ ర్యాలీ ప్రజల్లో ఉత్సాహం రగిలించిన కంబాల శ్రీనివాసరావు









**గోకవరం, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రాభవవంతమైన విజయాన్ని సాధించిన సందర్భంగా, అలాగే గోకవరం పరిధిలో బీజేపీ బలోపేతాన్ని మరింత వేగవంతం చేయడానికి శనివారం గోకవరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. బీజేపీలో త్వరలో చేరేందుకు సిద్ధంగా ఉన్న గోకవరం మణికంఠ హాస్పిటల్ చైర్మన్ కర్రి సూర్య మణికంఠ మరియు ఆయన అనుచరుడు మాదే హనుమత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు హాజరై ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### గంగాలమ్మ ఆలయం వద్ద ప్రారంభం ఉత్సాహంగా బైక్ ర్యాలీ

గోకవరం ఎంట్రన్స్ వద్ద ఉన్న గంగాలమ్మ ఆలయం నుంచి ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది. కంబాల శ్రీనివాసరావు, కర్రి మణికంఠ అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి బైక్ ర్యాలీకి శుభారంభం పలికారు. గంగాలమ్మ ఆలయం పాత బస్టాండ్ ఆంజనేయ స్వామి గుడి దేవిచౌక్ మార్గంగా సాగిన ర్యాలీ మార్గమంతా బాణసంచా కాల్పులు, నినాదాలు, జెండాలతో ఊరంతా పండగ వాతావరణాన్ని తలపించింది. అడుగడుగునా కంబాల శ్రీనివాసరావు ప్రజలకు చేతులెత్తి అభివాదం చేస్తూ ర్యాలీని ముందుండి నడిపించారు.

### గజమాల సత్కారంతో ప్రజల్లో సందడి

దేవిచౌక్ వద్ద కంబాల శ్రీనివాసరావు, కర్రి మణికంఠలను క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించడం కార్యక్రమానికి మరింత భంగిమను తీసుకువచ్చింది. అనంతరం ర్యాలీ డ్రైవర్స్ కాలనీ వరకు ఉత్సాహంగా కొనసాగింది. "దేశం సురక్షితంగా ఉండడానికి మోడీయే కారణం" ు కంబాల శ్రీనివాసరావు

**ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ:** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘనవిజయం చరిత్రాత్మక పరిణామం అని, దేశం నేడు సురక్షితంగా, అభివృద్ధి మార్గంలో పయనించడానికి ప్రధాని మోడీయే ప్రధాన కారణం అని పేర్కొన్నారు. మిగతా రాష్ట్రాల్లో కూడా త్వరలో బీజేపీ విజయాలను సొంతం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కర్రి మణికంఠ బీజేపీ పార్టీలో అడుగుపెట్టాలని నిర్ణయించడం సంతోషకరమని అన్నారు. ఈరోజు ఇంత భారీ ర్యాలీ విజయవంతం కావడానికి మణికంఠ, హనుమంత్ ప్రధాన కారణమని కూడా ఆయన చెప్పారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులైన వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, నాగ రమేష్, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, రాయపాటి సత్యనారాయణ, అన్నం చల్లారావు, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, మండే గౌతమ్, చిన్న సుబ్బారావు, మందపాటి సతీష్, కేబుల్ రాజు, పిల్లి హర్ష తదితరులు పాల్గొన్నవారు.

# అన్నింటికి దూరమై ప్రజల గొంతులో పాటయ్యాడు...



**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** గుర్తులు బర్లు కాసేటోడు, అమ్మయ్య లేనోడు, అక్షరం ముక్క రానోడు ఎమౌతాడు అంటే అనాథ అవుతాడు అని అంటుంది ఈ లోకం. కానీ అతడు అనాథ అవ్వలేదు, లోకం నచ్చే అందెశ్రీ అయ్యారు. పల్లెను, ప్రకృతిని ప్రేమించిననోడు, సమాజాన్ని దగ్గరుండి చూసిన అందెశ్రీ మనుషిలోని మానవత్వాన్ని కత్తి లేపినోడు. ఉద్యమాన్ని ముందుకు నడిపించిన పాటగానిగా చరిత్రకెక్కారు. అందెశ్రీకి అక్షర జ్ఞానం లేకపోతేనే, ఆయన పద్యాలు, పాటలు నిరంతరం జనం గుండెల్లోకి చేరుకొని నీరాజనాలు అందుకున్నాయి. ఒకటే మరణం, ఒకటే జననం ఆయన శరీరానికి పాటకి, మాటకి కాకుండా కొమ్మ చెక్కితే బొమ్మ అయినట్లు, కొలిచి మొక్కితే అమ్మ అయినట్లు అక్షరం వెలుగులో అందేస్తే ఎప్పుడూ ప్రజల హృదయాలలో ప్రకాశిస్తూనే ఉంటారు. ప్రజా కవులు ఎందరో ఉన్న అందెశ్రీ గురించి ప్రత్యేకంగా ఎందుకు చెప్పుకోవాలి అంటే సమాజంలో చూసిన చిన్న విషయాలపై ఆయన కవితలు, పాటలు పాడలేదు. ఆయన పాడిన పాటల్లోని ప్రతి పదం ఆయన స్వయంగా అనుభవించి, కూలి పనికి పోయేవాడు. జితగాడుగా పశువుల కాపరిగా దుర్భర దారిథ్యం అనుభవించిన అందే ఎల్లయ్య ఆకలి తీర్చుకోవడం కోసం ఇల్లిల్లు తిరిగి బిక్షం ఎత్తుకొన్నారు. కూలి చేయడం తాఫీ కర్ర, మూట ముల్లె భుజాన తగిలించుకొని ఊరూరా తిరిగాడు. ఆయన జీవితం గురించి చెప్పడానికి ఎప్పుడూ సిగ్గు పడటం లేదు. పైగా గర్వంగా చెప్పేవారు. తన కష్టాలను మర్చిపోవడానికి పదాలు కట్టి పాటలు పాడాను అంటారు. తల్లిదండ్రుల మూసుకొని వాడిని నేను ఓ అమాయకుడిని ఇంతమంది ప్రేమకు పాత్రుడని చేసింది, నా పాటలేనని తెలిపేవారు. కళ్ళ ముందు ఉన్న ప్రపంచమే నా పాఠశాల, ప్రకృతి నాకు అమ్మ, నా ఆలోచనలే నా అయ్య పని నిరంతరం సగర్వంగా తెలిపేవారు అందెశ్రీ. అక్షరాలు రాకపోతే నే తెలంగాణ మారుమూలపల్లె (1961 సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో) పుట్టిన అందెశ్రీకి అక్షరాలు రాకపోతేనెం అతని నోటి వెంట పశువుల వచ్చే ప్రతి కవిత ఎంతో బావు కథ పుట్టించింది. పథ గాంబీర్యం ఉత్తిపడే ఆ కవితల్లో లోతైన సాహిత్యం ఉంటుంది అనేది జగమెరిగిన సత్యం. దీనిపై ఆయన మాట్లాడుతూ నేను బల్లోకి పోలేదు కానీ నా తొలి గురువు జక్కిరెడ్డి మల్లారెడ్డి అని తెలిపేవారు. ఎందుకంటే ఆయన నాతో పనులు చకచగా చేయించుకోవడానికి పురాణాలను కథలుగా చెప్పేవారని గుర్తు చేశారు. ఆ మాటలు వింటున్న నాలో నాకు తెలియకుండానే వైరాగ్యం, ఆధ్యాత్మికత ప్రవేశించాయని చెప్పేవారు. నాకు తెలియకుండానే వైరాగ్యం, ఆధ్యాత్మికత ప్రవేశించిన నేను ఆశువుగా పాడే ప్రతి పాటలు నేను పడ్డ కష్టాలు, అనుభవించిన అనుభవాలు ముందు నా పాటను, తర్వాత నన్ను ఎంతోమందికి దగ్గర వచ్చాయని అనేవారు. ఎల్లయ్య కాస్త అందెశ్రీగా మారడానికి గల కారణం కూడా అదేనని స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత గురించి ఆయన చెప్పిన మాటలు అనేకమందికి రుచించవు కాని ఆయన మాత్రం తెలిసిన జ్ఞానాన్ని నిక్కచ్చిగా, నిర్భయంగా వెలిగెత్తి చాటుతూ, తనదైన శైలిలో ముందుకు సాగేవారు. ఆధ్యాత్మికత అంటే దేవుడిలో లీనమవ్వడం కాదు, ప్రకృతికి దగ్గరగా బతకడం, మనిషి తనం చెడకుండా జీవించడం, నేల మీద బతకడం, పంచ భౌతికతత్వంలో పరచకమాడక పోవడం అని నిర్మొహమాటంగా తెలిపేవారు. కష్టాలను మర్చిపోవడానికి పద్యానికి అలవాటు పడ్డాను అనే ఆయన నోటి వెంట వచ్చిన ఈ పద్యం ఆయన జీవితానికి దర్పణం పడుతుంది. పల్లె నీకు వందనాలు అమ్మ, నన్ను గన్న పల్లె తల్లి నీకు వందనాలు అమ్మ, నాకు పాట నేర్పి, మాట నేర్పి, బతుకుబాట చూపినందుకు, పల్లె నీకు వందనాలు అమ్మ, పాలు మరిచి జితాగాన్నై పశువులు గాసే రోజులలో, పాడు గోదలు ఎలుగులు దుంకి పంటచేలు పాడుచేస్తే, పల్లె కాపులు కల్లూరిమి పశువుల మాదిరి తరిమి కొడితే, వ్యక్తి వ్యక్తి ఏడ్చిన నేను, దిక్కులేని పక్షినైతే, ఉసికి కప్పుల పాన్నువేసి ఊరడించిన పల్లె నీకు వందనాలు అమ్మ అన్న పాట బొక్క అధ్యక్షుడు అనుభవించిన కష్టాలను బహిర్గతం చేయలేదు. ఎందరో వ్యక్తి బానిసల వెతలకి ఆయన తన రచనల ద్వారా ప్రతిబింబం పలికారు. శరీరాన్ని ముక్కలు చేసిన వ్యవస్థ ఇది, చిత్తూరు వర్ణ వ్యవస్థ గురించి అంద్యశ్రీ ఒకసారి ఇలా చెప్పారు. తలలో పుట్టిన బాపడు పదాల్లో పుట్టిన క్షత్రియుడు నాభితోడల మధ్యలో పుట్టిన వైశ్యుడు, ఈ నలుగురు కాదు, పంచమ వర్గం కూడా నా శరీరంలో భాగమే. ఈ వ్యవస్థ మనిషిని తెగ నరికిన తర్వాత వచ్చిన వ్యవస్థ, ఒక్క మనిషిని ఐదు ముక్కలుగా తెగ నరికిన వారు. ఈ ముక్కలన్ని అతికితే ఒక మనిషి ఉంటాడు. ఆ మనిషి తనం ఆనవాళ్లు ఎక్కడుంటాయో, అతని చిరునామ ఎక్కడుంటుందో, అక్కడే నేనుంటాను అంటారు అందెశ్రీ. సమాజంలో పేరుకుపోతున్న కుళ్ళును, అన్యాయాలను, అక్రమాలను తన పాటలతో, పద్యాలతో పల్లె వేసిన అందెశ్రీ తన కవిత్వం ప్రపంచాన్ని మారుస్తుందని ఎప్పుడూ అనుకోలేదు అంటారు. ఏంటిది అయితే తన భావాలను చెప్పడంలో మాత్రం ఆయన ఎప్పుడూ ముందుండేవారు. అలా వచ్చిందే ఈ కవిత. కనరా, కనరా, విశ్వాన్ని చెవులారా. ప్రవక్తలెందరు వచ్చిన, ప్రపంచమేమన్నా మారేనా. ఎవరి వల్ల మారినదెంత. కన్నీళ్లు ఈ జగమంతా, మనలో మనమే మారకపోతే. మారేది ఎప్పుడు మానవ చరిత్ర. అంటూనే మరో కవితలు పాండిత్యం, పండితుల కుటుంబాలలో, ప్రతిభ పెట్టుబడి ఉన్న వర్గాల్లోనే పుట్టదు కల. ఏదైనా ప్రజల నుండి, ప్రకృతి నుండి పుడుతుంది అని నిర్మోహమాటంగా ప్రకటించిన అందెశ్రీ కవితలు ఎందరినో ప్రభావితం చేశాయి అనడంలో సందేహం లేదు. దానికి కులం, మతం అంటూ మాట్లాడితే అది ఇంత ముఖ్య మిగులుతుంది అని పదునైన మాటలలో స్పష్టం చేసిన ఆయన ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు. ఇంత ప్రతిభ ఉన్న అందెశ్రీ దుర్భర దారిద్యంలో జీవితాన్ని అంతం చేసుకోవాలన్న ఆలోచన చేశారంటే నమ్మశక్యం కాదు. కానీ ఆ పరిస్థితిని కూడా ఆయన అధిగమించారు. 1994 నుండి సినిమా రంగంలో ప్రవేశించి ఎన్నో జనరంచక పాటలు పాడి జనం మనిషిగా జీవించారు. పాడిన పాటలు కొన్ని అయినా అవి జనాభాహుల్యంలో చూపించిన ప్రభావం అజరామరం. ఆయన పాడిన పాటలకు, కవితలకు ఎన్నో ప్రశంసలు, అవార్డులు కూడా దక్కాయి. సామాజిక ఇతివృత్తులలో నారాయణమూర్తి తెరకెక్కించిన ప్రతి సినిమాలో అందెశ్రీ పాటలు పాడారు. పల్లె నీకు వందనాలమ్మ, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, గలగల గజ్జల బండి, కొమ్మ చెక్కితే బొమ్మర, జన జాతరలో మన గీతం, వెళ్ళిపోతున్నావా తల్లి, చూడ చక్కని వంటి ఎన్నో జన్మ పాటలు ఆయన గలం నుండి జాలువారాయి. తెలంగాణ రాష్ట్ర గీతం అంద్యశ్రీదే. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ప్రభావం చూపించిన విప్లవ కవులలో అందెశ్రీ కూడా ప్రముఖులే. ఆయన పాడిన పాటలు, కవితలు ఇప్పటికీ జనం గుండెల్లో చైతన్య దీపికలుగా నిలిచిపోయాయి అనడంలో సందేహం లేదు. అందెశ్రీ పాడిన జయ జయహే తెలంగాణ జనని జయకేతనం పాట తెలంగాణ జాతీయగీతంగా ప్రకటించడం అందెశ్రీ ప్రతిభకు అద్దం పడుతుంది. మాయమైపోతున్నడమ్మా అన్న పాట డిగ్రీ విద్యార్థులు తెలుగు వాచకంలో ప్రచురించి, వందేమాతరం, మా తెలుగు తల్లి వంటి గీతాల వరుసలో చేర్చారు. దీని గురించి ఆయన ఒకసారి స్పందిస్తూ ఈ స్థాయి నేను ఊహించలేదని అయినా మనిషి ఏది ఊహిస్తే అది జరుగుతుందా ఈ ప్రపంచంలో అని అన్నారు. వైదికం, విప్లవోద్యమాలు, దళితోద్యమాలు, స్త్రీవాద ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం ఏదైనా మనిషిని నిటారుగా నిలబెట్టాలని కలలు కన్నవే. దానిని త్రి కర్ణ శుద్ధిగా ఆచరించేవాడు అలాగే ఉంటాడు. అది లేనివాడే పడుతుంటాడు, లేస్తుంటాడు అని అనేవారు. గుర్తింపు రావడం గురించి ఆయన ఒకసారి ఇలా అన్నారు. నా పాట ఆగిపోతే, అంటే నేను పాడలేక పోతేనే బాధపడతాను. నా పాటకి గుర్తింపు వచ్చిందా, లేదా అనేది నేను ఎప్పుడూ పట్టించుకోను. సమాజాన్ని చదివే క్రమంలో నాకు తెలియకుండానే చాలా దూరం ప్రయాణం చేస్తాను. ప్రపంచానికి సంగీత బిక్ష పెట్టింది జానపదుడు. లోక సాహిత్యమే సంగీతానికి అది. కన్నోలెవరో, అని కంటి ధారగా ఏడ్చిన నాకు, ఈ కథలెందుకు, ఈ యశస్సులేవి నేను కోరుకోలేదు. 22 ఏళ్ళు ఉప్పరోడిగా పని చేశాను, పదేళ్లు చేతగాడిగా బతికాను. కదలి మీద అల ఆకాశాన్ని అందుకోవాలని ఎగిసేగిసిపడుతుంది. చివరికి తీరంలో తల కొట్టుకొని వెనక్కి పోతుంది. అచ్చం అలా మాదిరే నా గీతాలు ఆకాశాన్ని కాదు, నేలమీద, నేల మీద మనుషుల చుట్టూ ఉండాలనుకుంటాను అని తెలిపారు. నది మర్చిపోతున్నది, నన్ను నావనై రమ్మన్నది, అపలుమార్లు పెంచుకున్నది. నాలో ప్రాణమై దాగున్నది, బాగాలే లేకున్నా పైన మెప్పుడు ఆగదు. ఎదురేది నిరుచున్న, బెదిరి వెను తిరగదు, నేను అలానే ఆ నదిలో ప్రజలకు అనుసంధానంగా సాగిపోతాను అంటూ అనేకసార్లు నిర్మొహమాటంగా ప్రకటించిన అందెశ్రీ ప్రజల హృదయాలలో నిత్యం చిరంజీవిగా జీవించుకుంటారు.....

# ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి



**సూర్యాపేట, నవంబర్ 16,(అఖండ బూమి న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తక్కువ, కోట్లకు కోట్లు సంపాదించుకోవడం ఎక్కువ అనే విధంగా బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం పాలన చేసింది అని అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి 200 కోట్లు ఖర్చు చేసిందని, అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచింది మీరు అని ఎద్దేవ చేశారు. ప్రజల మద్దతుతో గెలిచింది మేము అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం సోషల్ మీడియాలో జూబ్లీహిల్స్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ మీద ఎన్నో అబండాలు వేసిన చివరికి ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనకు గెలుపు ఇదే నిదర్శనమని అన్నారు. తొందరలోనే లోకల్ బాడీ ఎన్నికలు పెడతారని తెలిపారు. గ్రామాలలో సర్పంచుల పదవులు అయిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని, దాని వలన నిధులు రాక గ్రామాలు అభివృద్ధి లో ముందుకు వెళ్లడం లేదు అని తెలిపారు. బీసీలకు వ్యతిరేకంగా పనిచేసేది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వల్లల నవీన్ యాదవు ను అఖండ మెజార్టీ తో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏడు బూతులలో ప్రచారం చేశామని ఆ బూతులో మంచి మెజార్టీ కూడా వచ్చిందని తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ లో జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వేలకోట్లు ఎలా సంపాదించారో బహిర్గతం చేస్తుందని తెలిపారు. మీరు ప్రతిపక్ష హెూదాలో ఉండి మీ సహకారాన్ని అందించండి, మీ సహకారాని మేము స్వాగతిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు గట్టు శీను, ఊర రామ్మూర్తి, , మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నేరెళ్ల మధు, దేవేందర్,భైరబోయిన శ్రీను, తండు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, కుంచం అంజయ్య, యాట వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేసిన సిపిఎం పార్టీ...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం పార్టీ వినతికి స్పందించి సెంట్రల్ లైటింగ్ , పట్టణ వీధిలైట్లకు రూ :80 లక్షల కేటాయించి లి8 నెలల నుండి పెండింగ్లో ఉన్న సమస్యను 8 రోజుల్లో పరిష్కారానికి కృషిచేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఆదివారం ధన్యవాదాలు తెలిపారు.

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.**

కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి , నరసన్నపల్లి వరకు , టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ , కామారెడ్డి పట్టణ వీధిలైట్ల కొరకు 10/ 11 /2025 సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని దాంట్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్ , కామారెడ్డి పట్టణంలోనీ స్ట్రీట్ లైట్లకు సంబంధించి ఒక్క పోల్ కూడా బల్బు లేకుండా ఉండకూడదని కలెక్టర్ సూచన చేయడంతో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ డిఈ మొత్తం కూడా సెంట్రల్ లైటింగ్ అలాగే స్ట్రీట్ లైట్లు సర్వే చేయించి ఎస్టిమేషన్ తయారు చేయించారని కామారెడ్డి పట్టణానికి మొత్తం కరెంటు వెలుతురు ఇవ్వడానికి అయ్యే ఖర్చు 80 లక్షలు గా తయారు చేశారని తెలిపారు. ఈ ఎస్టిమేషన్కు కలెక్టర్ వెంటనే అప్రూవల్ ఇచ్చి కామారెడ్డి పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రంకు వచ్చే ప్రజలకు ఉదయమే లేసి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి హౌసింగ్ బోర్డ్ వరకు వాకింగ్ చేసే వాకర్స్కు, మహిళలకు పిల్లలకు అందరికీ ఉపయోగపడే నిర్ణయాన్ని వెంటనే తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరఫున హెూసింగ్ బోర్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఈ నిర్ణయం వల్ల కామారెడ్డి పట్టణం తోపాటు హైవే మీద ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ బృందావన్ కాలనీ జి ఆర్ కాలనీ కౌండిన్య కాలనీ వికాస్ నగర్ లక్ష్మీ నగర్ అలాగే కొత్త బస్టాండ్ ఏరియా మున్సిపల్ ఏరియా అన్ని కూడా వెలుగులతో నిండిపోతాయని తెలిపారు పట్టణంలో ఉన్న అనేక సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తామని ఇలాగే పరిష్కారానికి మార్గం చూపించి ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముదాం అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, మోహన్ పటేల్, దశరథ్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ కార్మికునికి ఎం.కే.ఎస్ ఆర్థికసాయం

**సారపాక, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మహాజన కార్మిక సంక్షేమం ( ఎంకేఎస్ ) ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం అమేర్ద గ్రామనికి చెందిన ఐటిసి పిఎస్పిడిలో బదిలీ కార్మికునిగా పని చేస్తున్న ఇరుగు. సాంబశివరావు వైద్య ఖర్చులకోసం 20000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇరుగు సాంబశివరావు ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయింది.ప్రస్తుతం ఆయన చికిత్సకు అధిక వైద్య ఖర్చులు అవసరమవుతున్నాయి విషయం తెలుసుకున్న ఎం కె ఎస్ కమిటీ సభ్యులు,చైర్మన్ దేవంగి గోపాల కృష్ణ అధ్యర్య%శీ%లో ఇరుగు సాంబశివరావును వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఎన్ కే ఎస్ తరపున రూ. 20,000ల ఆర్థిక సహాయం ను అందజేశారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... సాంబశివరావు త్వరగా కోలుకొని మళ్ళీ డ్యూటీకి వచ్చి మాతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవంగి రామకృష్ణ,మిరియల శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శలు కోటమర్తి శ్రీనివాస రావు, కోటమర్తి కళ్యాణ్ కోశాధికార్లు కోటమర్తి హనుమంత్, చెక్క నర్సింహా రావు,గౌరవ అధ్యక్షులు మిరియాల సత్యనారాయణ, నంద్రు నడిపి రాజు, సగ్గుర్తి ప్రసాద్, మంద సత్యనారాయణ,సెక్రేటరి కత్తి కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కేసుపాక వెంకటేశ్వర్లు (చిన్నారి),సెక్రటరీ జనరల్ కోటమర్తి కొండయ్య,చీఫ్ సెక్రటరీ వంగూరి రమేష్,సెక్రటరీ మిరియాల రాము,జాయింట్ సెక్రెటరీ దేవంగి నర్సింహా రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కాళ్ల వీరభద్రం,కోటమర్తి రఘు తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ ....









**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** ఆదివారం నాడు జరిగిన పలు వివాహాలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా బండ వినయశ్రీ వేణుగోపాల్ ల కుమార్తె లహరిక వివాహం రాహుల్ తోపు జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను మాజి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆశీర్వదించారు. అనంతరం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలలోని చిన్నరామ చర్ల గ్రామంలో కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# పేరుకే హాస్టల్స్ వార్డెన్లు ఎక్కడ?

- హాస్టల్స్‌లో పిల్లల సంరక్షణ చూసేది ఎవరు?

- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి




**మణుగూరు,నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని పలువురు హాస్టల్స్‌లో సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నే రవి ఆదివారం శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా హాస్టల్స్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలను భరోసాతో హాస్టల్స్‌కు, పంపుతున్నారని,అయితే, ఆదివారం,పండుగలు వచ్చినప్పుడల్లా వార్డెన్లు ముందురోజే హాస్టల్స్‌ను ఖాళీ చేసి ఎక్కడికో వెళ్లిపోవడం చాలా బాధాకరం,విచిత్రమని పేర్కొన్నారు.అటెండెన్స్ రిజిస్టర్‌లో మాత్రం అన్ని రోజులు సంతకాలు ఉండటం ఆశ్చర్యకరమని,కానీ గ్రౌండ్ రియాలిటీగా హాస్టల్ ప్రాంగణంలో వార్డెన్లు కనిపించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమని విమర్శించారు.వార్డెన్ల పర్యవేక్షణ లేకపోవడంతో పిల్లలు తమ ఇష్టానుసారం హాస్టల్‌లో తిరుగుతున్నారని,ఏదైనా అపశృతి జరిగినట్లయితే దానికి బాధ్యత వహించే వారు ఎవరు? అంటూ ప్రశ్నించారు.అదే విధంగా పిల్లలకు సరైన ఆహారం కూడా అందించడం లేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఐటీడీఏ,ఏపీవోలు జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి, వార్డెన్లపై తగిన విచారణ జరిపి, పిల్లల భద్రత, సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కర్నే రవి విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారుల జెండాలను ఎగురవేయాలి.....

తెలంగాణ ముదిరాజు మహాసభ నాయకుల పిలుపు....



**భువనగిరి నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి వాడ, గ్రామాలలో మత్స్యకారుల జండాలను ఎగురవేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు పెంట నరసింహ, ఇట్టబోయిన గోపాల్, సాదు విజయ్ కుమార్, పిట్టల బాలరాజు, ఉడుత భాస్కర్, గుర్రాల శివ నాగేందర్, కూర శేఖర్, ఎం రవి, చామకూర రమేష్, కమ్మ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

# కె ఎ మల్లవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో వన సమర్ధన కార్యక్రమం





**కోటనందూరు నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కార్తీకమాసం సందర్భంగా కోటనందూరు మండలం, కె.ఎ మల్లవరం గ్రామంలో మాజీ లోవ దేవస్థానం చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీ గాడి రాజుబాబు , శ్రీమతి శైలజమ్మ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గాడి రాజబాబు శైలజమ్మ దంపతులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు అనంతరం వారు మాట్లాడుతూ కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది ఈ నెలలో ఉసిరి చెట్టు వద్ద వన సమారాధన చేయడం మన సంస్కృతి సంప్రదాయాలలో భాగం అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు,యువత, కూటమి నాయకులు, కార్యకర్తలు,ఇతర గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొనడం జరిగింది.

# గుమ్మిలేరు ,మోదుకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమాలు



**ఆలమూరు,నవంబర్ 16(అఖండ భూమి న్యూస్):**గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ,పెంటపాటి వెంకన్న, అధ్యక్షతన గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైయస్సార్సీపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాలు మేరకు ఆలమూరు మండలం గుమ్మిలేరు,మోదుకూరు గ్రామాల్లో రక్షబండ కార్యక్రమాలు, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు,నామాల శ్రీనివాస్, ఏఎంసి మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు,నియోజక వర్గ బూత్ కన్వీనర్ చల్లా సుబ్బయ్య,గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు , పెంటపాటి వెంకన్న, నల్లి రాజు,వైసీపీ పెనికేరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గుత్తుల జయరాజ్, తోరాటి గోవింద్,కుమార్ రాజా చామకూరి శ్రీను,నవతా ప్రసాద్,గుంటూరు గోవింద్,ద్వారంపూడి దొరబాబు,మోదుకూరుసొసైటీ మాజీ చైర్మన్, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట కొండయ్య, తోరాటి గోవిందు, సత్యనారాయణ,జయ రాజు, నాయుడు ప్రసాద్,కాలి శ్రీను, తాడి శ్రీనివాసరెడ్డి, భీమ శంకరం , ఉండమట్ల శ్రీను, నాయకులు ఈ యొక్క కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

గీత కార్మిక సంఘం నాయకులు రాజు డిమాండ్....



**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గౌడ సంఘం డైరెక్టర్ బండి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గీత కార్మికులు వృత్తి సమయంలో ప్రమాదవశాత్తు గాయపడి, మరణించిన కార్మికులకు అందించే ఎక్స్గ్రేషియాకు నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రతి గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచాలను, ద్విచక్ర వాహనాలను అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే గీత కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు....

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి బాధాకరం....

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం....

ప్రభుత్వ విప్ బీర్ల హామీ....





**యాదగిరిగుట్ట నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చోల్లేరు గ్రామంలో 18 గొర్రెలు కుక్కల దాడిలో మరణించిన విషయం తెలుసుకున్న ఆయన సంఘటన స్థలానికి వెళ్లి గొర్రెల కాపరి తోటకూర వీరమ్మ వీరస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ ఘటన జరగటం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....


# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా పథకాలు వర్తింపజేయాలి....

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ డిమాండ్....



**రామన్నపేట నవంబర్ 16.(అఖండభూమి న్యూస్):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు నకరికంటి నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని అన్నారు. జర్నలిస్టుల ప్రోత్సాహంతోనే తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరిందని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ సాధించుకుని 15 సంవత్సరాలు కావస్తున్న నేటికీ జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచే జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు....

# హైకోర్టు కీలక ఆదేశాలు : తెలంగాణలో మళ్లీ లోకల్ బాడీ ఎన్నికలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో నిలిచిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ 24లోపు ఎన్నికల తేదీలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. రిజర్వేషన్లపై వివాదం ఉన్న ప్రాంతాలను మినహాయించి ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్ఈసీ చెప్పిన విధానాన్ని హైకోర్టు తిరస్కరించింది. విభజించి ఎన్నికలు పెట్టడం సరికాదని స్పష్టం చేసింది. గతంలో బీసీ రిజర్వేషన్లపై వచ్చిన కేసులతో ఎన్నికలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉందని సూచిస్తూ, హైకోర్టు తాజాగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఎన్నికల షెడ్యూల్ ఇవ్వాలని ఆదేశించింది.

# అయ్యప్ప భక్తులకు కేరళ ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారి..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అయ్యప్ప భక్తులకు కేరళ ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో బ్రెయిన్ ఫీవర్ (అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటీస్) కేసులు నమోదైందన్న నేపథ్యంలో నదీస్నానంలో నీరు ముక్కులోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, వేడి నీళ్లను మాత్రమే తాగాలని సూచించింది. అవసరమైతే హెల్ప్‌లైన్ 04735203232 ను సంప్రదించాలని తెలిపింది.

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

- భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు

- 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభను జయప్రదం చేయండి

- కమటం వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**అశ్వాపురం, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అశ్వాపురం మండలం, మల్లెలమడుగు గ్రామ పంచాయతీలో ఇంటింటికి సిపిఐ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరిస్తూ ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్నది భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారు కాన్పూర్ మిరట్ పెషవర్ తదితర కుట్ర కేసులను పెట్టి జైల్లో నిర్బంధించారు వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మిక విద్యార్థి రైతు యువజన మహిళా.తదితర ప్రజాసంఘాల నిర్మించి ఆనాటి నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు అశ్వాపురం మండలంలో ప్రజలంతా ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా.పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు కమటం వీరన్న, దంతాల జగదీష్, కమటం మనోజ్, బుర్రి దేవేందర్, కాశబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల రక్షణ, గొర్రెల సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి....



**యాదగిరిగుట్ట నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** గొర్రెల మేకల పెంపకం సంరక్షణ, గొర్రెల రక్షణ కోసం ప్రభుత్వాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని బీరప్ప ఆలయం సమీపంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గొర్రెల మేకల పెంపకం దార్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, చట్టసభలలో కోరారు. 50 సంవత్సరాలు నిండిన గొర్రెల మేకల పెంపకం దారులకు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో దానమైన నాలుగు పరిశ్రమలలో గొర్రెల మేకల పరిశ్రమ ప్రత్యేకత ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములలో గొర్రెలు, మేకలకు మేత కోసం తుమ్మ చెట్లను ప్రభుత్వం పెంచి, వినియోగించేందుకు చట్టం చేయాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గొర్రెలను పంపిణీ చేసి, నగదు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారులు, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



**యర్రగొండపాలెం నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వృశ్చిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం లో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది..కార్యక్రమం లో భాగంగా ముందుగా గణపతి పూజ పరమ శివుణ్ణి కి రుద్రాభిషేకం, లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామ అష్టోత్తర పూజ కార్యక్రమాలు జరిగాయి. హైదరాబాద్ కు చెందిన రాళ్లబండి మధుమతి సారధ్యంలో శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమం అహ్లాదకరంగా జరిగి ఆహూతులను అలరించింది. 2025 మార్చి లో జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు,బ్రాహ్మణ పెద్దలు గోపాలుని చిన్న చెన్నకేసవరావు,మర్రి రామచందర రావు,కౌతా వీరాంజీనేయ శర్మ,కాసులనాటి సత్యనారాయణ,రాళ్లబండి నాగేశ్వర శాస్త్రి,పాలుట్ల ఉమా మహేశ్వరరావు,వడ్డమాని వేణు గోపాల్ చక్కిలం నాగరాజు,దేవులపల్లి మంజునాద్, నానా.నాగేశ్వరరావు, నుదురుపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్న మురళిరాజు

సికోలు ప్రసాద్ కి 5000 రూపాయలు ఆర్థిక సహాయం




**ప్రత్తిపాడు నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం పోతులూర్సు గ్రామంలో సికోలు ప్రసాద్ కి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారి చేతికి ఆపరేషన్ చేయించుకోవడం వల్ల ప్రసాద్ గారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూర్సు సర్పంచ్ బొండి రాంబాబు శెట్టి సత్తిబాబు ఎంపీటీసీ ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు మాజీ వైస్ సర్పంచ్ పంచాది చంటిబాబు చెక్కపల్లి నాగేశ్వరరావు ఎలుగుబంటి బాబ్జి చెక్కపల్లి బుజ్జిబాబు ,రేఖ కృష్ణ అర్జునుడు మాది సత్తిబాబు ,కోలా తాతబాబు జువ్వల దొరబాబు ,నానిపల్లి వెంకన్న ,సికోలు వారి కుటుంబ సభ్యులు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ ఆళ్లపాటి సురేష్ కుమార్ కి అల్లూరి జాప్ యూనియన్ సత్కారం




**గూడెం కొత్తవీధి, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో రెండు రోజులుగా సి.ఆర్.మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాత్రికేయుల పునః చరణ తరగతులను చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సతీష్, యానంద్,వనరాజ్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పునఃచరణ శిక్షణ తరగతుల ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పున చరణ తరగతుల కార్యక్రమానికి చింతపల్లి విచ్చేసిన ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కి అల్లూరి జిల్లా జాప్(%జీూూాా%) యూనియన్ తరపున అభినందనలు తెలిపి సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జాప్ యూనియన్ అధ్యక్షులు పనసల చిట్టిబాబు,జాప్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు,అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిన లక్ష్మణరావు,అల్లూరి జాప్ ఉపాధ్యక్షులు గబులంగి హనుమంతరావు,సభ్యులు సాగిన శివశంకర్,గేమ్మిల చిన్నారావు,రీమెల సాగర్,రాజు పలువురు పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని వారి దేవస్థానంలో వనభోజన మహోత్సవం



**యర్రగొండపాలెం నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి దేవస్థానంలో యాదవ రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన మహోత్సవ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వై పాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరిపురం వెంకట్రావు యాదవ్ గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్ స్వామి వారిని దర్శించుకుని, భక్తులతో మమేకమై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భాద్యులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని. దేవాలయాన్ని ప్రాంతీయ భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంలో నేను పూర్తిగా అండగా నిలుస్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక సంస్థ, దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మైక్ సెట్స్ వితరణ.



**రంపచోడవరం, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ప్రముఖ హిందూ ధార్మిక సంస్థ దానధర్మ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సంస్థ ప్రతినిధి తోట సూర్య రామకృష్ణ ఆధ్వర్యంలో హిందూ నేషన్ ఫౌండేషన్(గిరిజన రక్ష విభాగ్) కడబాల మోహనరావు సమక్షంలో మారేడుమిల్లి,పాతకోట, గుర్తేడు,ఎడ్లకొండ గ్రామాల లో ఉన్న రామాలయాలకు, నాగదేవత ఆలయములకు మైక్ సెట్స్ ఆలయాల కమిటీలకు అందించారు. ఈ సందర్భంగా రంప చోడవరం హిందూ ధార్మ ప్రచార భక్తమండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకట రామారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధులు విలేకరులే

విలేకర్లుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు




**పుల్లల చెరువు నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకుని పుల్లల చెరువు మండలంలోని పత్రిక విలేకర్లకు తెలుగుదేశం పార్టీ పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను సామాజిక అంశాలను, ప్రభుత్వ విధానాలను ముందుగా ప్రజల ముందుకు తీసుకువచ్చేది విలేకరులే అని ఆయన పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వాస్తవ రూపంలో ప్రజల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని అన్నారు.పుల్లల చెరువు మండల అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా విలేకరులు పనిచేస్తున్న విధానాన్ని గోవిందు ప్రత్యేకంగా అభినందించారు. విపత్తుల సమయంలోనైనా, వేడెక్కిన రాజకీయ పరిణామాల్లోనైనా తమ బాధ్యతను మరచిపోకుండా నిజాయితీగా పని చేసే పాత్రికేయులకు సమాజం రుణపడి ఉంటుందన్నారు.సమాజ నిర్మాణంలో నాలుగో స్థంభంగా పత్రికా రంగం కృషి అమూల్యమని పేర్కొన్న గోవిందు ప్రజలకు అండగా, నిజానికి అద్దంగా నిలిచే పత్రికారంగం మరింత బలోపేతం కావాలి. పుల్లల చెరువు మండల విలేకరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకర్లు పాల్గొన్నారు.


## దిరిసినపల్లిలో క్వారీల బాంబు బ్లాస్టింగ్‌తో గ్రామం అతలాకుతలం


ఆదివాసుల గృహాలకు చీల్లు భయంతో జీవనం

న్యాయం కోసం బీర్సా ముండా స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక

దిరిసినపల్లి గ్రామంలో క్వారీల సంచలనాలు బాంబు బ్లాస్టింగ్‌తో గ్రామం దిద్దుబాటు!







**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దిరిసినపల్లి గ్రామం పక్కనే నడుస్తున్న రెండు మెటల్ క్వారీల విచ్చలవిడితనంపై ఆదివాసుల ఆవేదన ఉధృతమైంది. బాపనమ్మ క్వారీ సొసైటీ పేరుతో ఒకటి, కామోజీ రాజేశ్వరి పేరుతో మరో క్వారీ%ూ% రెండూ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, ఎప్పుడు పడితే అప్పుడు బాంబు బ్లాస్టింగ్‌లు చేస్తుండటంతో గ్రామంలో భయాందోళనలు చెలరేగుతున్నాయి. "ఇళ్లు కూలిపోతాయనే భయం ఊపిరి పీల్చుకోవడానికే ఇబ్బంది" %-% గ్రామస్తుల వేదన క్వారీలో జరిగే పేలుళ్లతో గ్రామం మొత్తం వణికిపోతోందని, దుమ్ము పొగతో ఊపిరాడట్లేదని, తమ సొంత డబ్బులతో కట్టుకున్న ఇళ్ల గోడలకు చీల్లు పడి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల ధ్వంసమైన పరిస్థితిని ప్రత్యక్షంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులకు చూపించారు. బీర్సా ముండా జయంతి సందర్భంగా గ్రామ సమస్యల పైనా వేదిక ఆదివారం బీర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని దిరిసినపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం, గ్రామస్థులు తమ సమస్యలను ఆదివాసి సంక్షేమ పరిషత్ దృష్టికి తీసుకువచ్చారు. "ప్రజల ఇళ్లు కూలిపోతే లాభం ఎవరికీ? ప్రాణాలు పోయితే బాధ్యత ఎవరిది?" %-% కుంజా శ్రీను ప్రశ్న ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్యానికి, వారి గృహాలకు నష్టం చేసే




క్వారీ ఎవరి కోసం నడుస్తోంది? పర్యావరణాన్ని పాడు చేస్తూ, ప్రజలను భయంతో బ్రతికిస్తూ ఉన్న ఈ బాంబు బ్లాస్టింగ్‌లను ఆపేందుకు అధికారులు ఎందుకు ముందుకు రావడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అలాగే నర్సాపురం గ్రామంలో 90% ఇళ్లు ఇప్పటికే దెబ్బతిన్నాయని, ఎన్నోరోజులుగా బాధితులు పోరాడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించలేదని ఆరోపించారు. క్వారీ వల్ల నష్టపోయిన ఇళ్లకు తక్షణ పరిహారం అందించాలని, క్వారీ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇంతటితో ఆగేది లేదు ఆదివాసి ఐక్యతే న్యాయం తెస్తుంది" క్వారీ నిర్వాహకుల ఒత్తిడులకు, మాయమాటలకు లొంగకుండా గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని కుంజా శ్రీను పిలుపునిచ్చారు."గ్రామస్థుల మద్దతుతో ఉద్యమాన్ని మరింత




ఉధృతం చేస్తాం. బీర్సా ముండా ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతాం" అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు బోరగా గంగరాజు దొర, పోడియం అరుణకుమారి, బల్లెం గంగా వెంకటలక్ష్మి, పోడియం జోగమ్మ, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల నిర్మాణం లేక రోగాల బారిన పడుతున్న ప్రజలు



స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు...

సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ....

**భువనగిరి నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలోని వార్డులలో మురుగు కాలువల నిర్మాణం, నిర్వహణ సరిగా లేకపోవడంతో చెత్త చెదారం పేరుకుపోయి, దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ చెప్పారు. ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటికి కార్యక్రమం నాలుగవ రోజు సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి వివిధ వార్డులలో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో మురుగు కాలువల నిర్మాణం, నిర్వహణ సరిగా లేక చెత్తాచెదారంతో పేరుకుపోయి ప్రజలు రోగాల బరినబడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మురుగు కాలువలు, విద్యుత్ వీధి దీపాలు, సిసి రోడ్లను, ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బోల్లపల్లి కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, సీనియర్ నాయకుడు గునుగుంట్ల శ్రీనివాస్, మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖా కార్యదర్శి జనగామ ఎదునూరి వెంకటేష్, నాయకులు బోల్లెపల్లి స్వామి, గంగాధరి భాను ప్రకాష్, ప్రజలు పిట్టల ప్రమీల, కమలమ్మ, భాగ్యమ్మ, భోగ భవాని, ఎదునూరి వసంత, భోగ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు....

## కలుషిత ఆహారం తిని ఆశ్రమ పాఠశాలలో 18 మంది బాలికలకు తీవ్ర అస్వస్థత

స్థానిక పిహెచ్ సి లో వైద్య సహాయం పొందుతున్న బాలికలు.

మెరుగైన వైద్యం కు ఇద్దరు బాలికలు విశాఖ కె. జి హెచ్ కు తరలినట్టు ఏటిడబ్ల్యూ వెల్లడి.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని ఒక గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కు గురైన నేపథ్యంలో 18 మంది బాలికలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దొంతో వైద్యం కోసం స్థానిక పిహెచ్ సి కి తరలించి వైద్యం అందిస్తున్నారు. వీరిలో ఇద్దరినీ శనివారం రాత్రి అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరినీ నర్సీపట్నం తరలించగా అక్కడ డాక్టర్లు సిఫార్సు మేరకు విశాఖ కెజి హెచ్ కు మెరుగైన వైద్యం కోసం తరలించి వైద్యం అధిస్తున్నట్టు ఏటి డబ్యూ వో క్రాంతి కుమార్, స్థానిక హాస్టల్ మెట్రిన్ జ్యోతి తెలిపారు. రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం రాత్రి ఒక బాలిక కు బర్త్ డే నిర్వహించగా ఆ సందర్భాన్ని పుర్కరించుకుని పిల్లలకు కేక్ పంపిణీ చేసినట్టు మెట్రిన్ జ్యోతి తెలిపారు. తిన్న కొద్ది సేపటికే పలువురు విద్యార్థినీలు అస్వస్థత కు గురికావటంతో వీరిని స్థానిక పి హెచ్ సి కి తరలించి వైద్యం అందించగా వీరిలో ఇద్దరు పరిస్థితి ఆందోళన గా ఉండటంతో నర్సీపట్నం ఏరియా హాస్పటల్ కు తరలించి వైద్యం అందించుటకు తరలించినట్టు తెలిపారు.అక్కడ డాక్టర్లు ఇద్దరు బాలికలను విశాఖ కె జి హెచ్ కు మెరుగైన వైద్యం కోసం తరలించినట్టు ఏ టి డబ్యు వో తెలిపారు. మిగిలిన 16 మంది విద్యార్థినీలు స్థానికంగా వైద్యం అందిస్తున్నట్టు మెట్రిన్ తెలిపారు. ఇక్కడ పి హచ్ సి లో వైద్యం అందిస్తున్నట్టు హాస్టల్ మెట్రిన్ జ్యోతి తెలిపారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి పి హెచ్ లో వైద్యం పొందుతున్న వారి ఆరోగ్య పరిస్తితిపై స్థానిక పి హెచ్ సి విధ్యాధికారిని స్నేహలత ను వివరణ కోరగా ఇక్కడ వైద్యం పొందుతున్న అందరు విద్యార్థినిలు ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుగానే ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం అబ్జర్వేషన్ ఉన్నారని ప్రమాదం ఏమి లేదన్నారు. ఫుడ్ పాయిజన్ తిన్న ఆహారం కేక్ గా పిల్లలు చెబుతున్నట్టు డాక్టర్ తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఆహారం విషయమై మెట్రిన్ జ్యోతి నీ వివరణ కోరగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థినికీ బర్త్ డే చేసినట్టు తెలిపారు. దీంతో కొందరికి ఈ పరిస్థితి ఏర్పడినట్టు ఆమె తెలిపారు. విశాఖ తరలించిన పది, అరవ తరగతులు చదువుతున్న విద్యార్థులు విశాఖ కెజి హెచ్ కు తరలించి చికిత్స పొందుతున్న ఇద్దరు ఆరోగ్యంగానే ఉన్నట్టు ఏటిడబ్ల్యూ క్రాంతి కుమార్ తెలిపారు.

## ఆఖరి సోమవారం నవంబర్ 17వ తేదీ ఇర్రిపాకలో శివకేశవులకు పంచామృతాభిషేకం




భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి, వేంచేసి ఉన్న శివకేశవుల దేవస్థానం నందు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని నవంబర్ 17వ తేదీ ఆఖరి కార్తీక సోమవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు శివ కేశవులు ఇరువురికి ఏకకాలంలో పంచామృతాభిషేకం నిర్వహించబడుతుంది. ఈ అభిషేకం ఒక వెయ్యి 108 బిందెల ఏలేరు నదీ జలాల తో భక్తుల చేతుల మీదుగా ఈ అభిషేకంజరిపించబడుతుంది. ఈ మహత్కార్యాన్ని జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు, శివకేశవుల ఆలయ ధర్మకర్త జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ సోమవారం శివ కేశవులకు పంచామృత అభిషేకం 1108 బిందెలతో ఏలేరు జలాల అభిషేకం నిర్వహిస్తున్నామని కార్తీక మాసం ఆఖరి సోమవారం యావన్మంది భక్తులు విచ్చేసి ఎవరి బిందె వారి తీసుకొచ్చి మీ స్వహస్తాలతో అభిషేకం చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అభిషేకం అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అభిషేకం నిర్వహించిన రుద్రాక్షను కూడా భక్తులకు అందజేయడం జరుగుతుంది అని ఈ మహత్కార్యం పాల్గొని ఆ శివకేశవుల ఆశీస్సులు పొందుతారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, సోమవరం రామ టిడిపి అధ్యక్షులు మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల వీరభద్రరావు,రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం వన సమారాధన



మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలోరాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబుకు ఘన సత్కారం

వాసవి మాత పెనుగొండ జిల్లాగా పేరు పెట్టడంతో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్త నరసింహారావు పామాయిల్ తోటలో ఘనంగా కార్తీక మాస వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం గౌరవ అధ్యక్షులు అత్తులూరి సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వం కొత్త కొండబాబుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి మేమెంటో అందించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా విజేతలకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిత్రపు బాబు అధ్యక్షతన జరిగిన సభలో అత్తులూరి సాయిబాబా మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వన సమారాధన చేసుకుంటున్నామంటే దానికి ముఖ్య కారణం కీ. శే శ్రీ కొత్త నరసింహారావు అని అన్నారు. మన ఆర్యవైశ్య కులంలో ఉన్న పేదలను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. పార్టీని, నాయకుడిని నమ్ముకున్న కొండబాబుకి ఈరోజు రాష్ట్రస్థాయిలో పదవి రావడం చాలా సంతోషమని అన్నారు. కొత్త కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఆర్యవైశ్యులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వాసవి పెనుగొండ జిల్లాగా ఒక జిల్లాకు పేరు పెట్టడమే కాకుండా వాసవి మాత ఆహుతైన రోజున అధికారిక కార్యక్రమం నిర్వహించడం ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ పొట్టి శ్రీరాములు స్మృతివనంతో పాటు 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం కూడా చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల ఆర్యవైశ్యులు పాల్గొని సహబంతి భోజనాలు చేశారు.

# ఆకర్షనీయమైన ప్రకటనలకు ఆకర్షితులై సైబర్ మోసాలకు గురికావద్దు ప్రజలను కోరిన సీఐ యాలాద్రి

**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్ ల ద్వారా, వైట్ సైట్లను రూపొందించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి, మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు సీఐ యాలాద్రి ప్రజలకు సూచించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్లో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ నూతన కంపెనీ, ప్రసిద్ధ సంస్థ పేరు వస్తుందంటూ, తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని, త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది అంటూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఈమెయిల్ ద్వారా లింకులు పంపుతూ, మోసపూరిత వాగ్దానాలు చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మోసగళ్ళు పెద్ద కంపెనీ ఐపి వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వైఫ్ సైట్లను సృష్టించి, ఆ లింకుల ద్వారా బ్యాంకు అకౌంటు వివరాలు, ఆధార్, పాన్, యూపీఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారని అన్నారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసివేసి మాయం అవుతారని హెచ్చరించారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికెట్లు, రసీదులు కూడా పంపి మోసం చేస్తారని వివరించారు. ఐపిఓ పెట్టుబడి పెట్టే ముందు ఎస్ఈబిఐ, ఎన్ఎస్ఈ, బిఎస్ఈ అధికారిక వైఫ్ సైట్లలో ఆ కంపెనీ నిజంగా ఐపిఓ నమోదు అయ్యిందో లేదో దొరికించుకోవాలని సూచించారు. సామాజిక మద్యమం, వ్యక్తిగత మెసేజ్ల ద్వారా వచ్చిన ఐపీఓ ఆఫర్లను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఎవరైనా ముందుగా ముందస్తు లావాదేవీలు, రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే పంపోద్దని చెప్పారు. తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సామాజిక మాధ్యమం, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానల్ ల



ద్వారా రోజుకు వేళల్లో లాభం, 100% రిటర్న్ అంటూ ప్రకటనలు చేస్తారని తెలిపారు. చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. అనంతరం పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించి విత్ డ్రా చేయాలంటే టాక్స్, సర్వీస్ చార్జీల పేరుతో డబ్బులు అడుగుతారని చెప్పారు. చివరికి వైట్ సైట్ ఎస్ ఈ బి ఐ, ఆర్బిఐ వద్ద రిజిస్ట్రేషన్ అయ్యిందా అని తప్పనిసరిగా చూసుకోవాల్సిన బాధ్యత లావాదేవీలు చేసేవారిపై




ఉందని గుర్తు చేశారు. గ్యారెంటెడ్ రిటర్న్స్, డబ్బులు మనీ అని చెప్పేవారిని నమ్మొద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్, వైట్ సైట్లను ఉపయోగించొద్దని హెచ్చరించారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్, మెసేజ్ ల ద్వారా పెట్టుబడి పెట్టమని వర్తిరి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు....

# యువకుడిని కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన నలుగురు యువతులు



**చండీగఢ్ నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** నలుగురు యువతులు ఓ యువకుడిని కిడ్నాప్ చేసి మరి సామూహిక అత్యాచారం చేసిన ఘటన తీవ్ర చర్చనీ అంశంగా మారింది. ఈ ఘటనలో బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన పంజాబ్ లో చోటు చేసుకోగా సామాజిక మాధ్యమాలలో సైతం పెద్ద చర్చకు దారి తీసింది. బాధితులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జలంధరుకు చెందిన నలుగురు మహిళలు మద్యం మత్తులో రోడ్డుపై ఒంటరిగా నడుస్తున్న యువకుడిని బలవంతంగా తమ కారులోకి అలాగే ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. కారు లోపల అతడిపై దాడి చేసి, అనంతరం జలంధర్ పరిసర ప్రాంతంలోని ఓ నిర్మాణస్య ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసినట్లు తెలిపారు. ఈ చర్య అనంతరం బాధితుడిని రోడ్డుపై వదిలేసి నలుగురు యువతులు అక్కడి నుండి అదృశ్యం అయ్యారు. అనుప్యంగా జరిగిన ఈ ఘటనతో షాకుకు గురైన బాధితుడు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. నీకరణ పై మాట్లాడిన ఓ అధికారి అమ్మాయిలపై మాత్రమే ఇలా జరిగిందని భావించామని, కానీ పురుషులపై కూడా ఇలాంటి మోహిక అత్యాచారాలు జరగడం ఆశ్చర్యం అని వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమాలలో పెద్ద వివాదానికి దారితీసింది. జండర్ ఏదైనా న్యాయం అందించాలని కోరుతున్నారు. విద్యుత్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రం సమాజం స్పందించకపోవడం ఏంటని పలువురు యువకులు మళ్ళి పడుతున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. మానసిక ఒత్తిడికి లోనవుతున్నందున కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి గర్లపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కుమ్మర వైపు సభ్య సమాజంలో అసలు మహిళలకు రక్షణ ఉందా అనే అనుమానం ప్రతి ఒక్కరిని కాల్చివేస్తుంది. చిన్నారుల నుండి వృద్ధుల వరకు వైస్తో సంబంధం లేకుండా అత్యాచానికి గురవుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. కామంతో కళ్ళు మూసుకుపోయిన కొందరు మృగాలు జార్నాలకు ఒడిగాడుతుండగా అప్పటికే ఎందరో మహిళలు బలయ్యారని కానీ ఈ రీతిలో యువకులపై అఘాయిత్యానికి పాల్పడడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు....

# డ్రైవర్ మద్యం సేవించి డ్రైవ్ , డ్రమ్స్‌ను ఢీకొట్టిన బస్సు...!

భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్.హెచ్-44 పై బ్లాక్‌స్పాట్ వద్ద బస్సు సీజ్, ట్రావెల్స్ %డ% డ్రైవర్‌పై కేసు నమోదు..

30 మంది ప్రయాణికులు సురక్షితంగా తరలింపు..

మీ ప్రయాణం సురక్షితంగా ఉండాలంటే, రహదారి భద్రత నియమాలను పాటించే వారితోనే ప్రయాణించండి..

నిర్లక్ష్య డ్రైవింగ్ , మద్యం సేవించి డ్రైవ్ పై %-% ప్రజల భద్రత రీత్యా కఠిన చర్యలు తప్పవు..

"ఒకరి నిర్లక్ష్యం %-% మరొకరి ప్రాణాలకు ముప్పు కాకూడదు"..

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర...






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** శనివారం అర్ధరాత్రి సాయంత్రం సుమారు అదిలాబాద్ నుండి బెంగళూరు వైపు వెళ్తున్న కామాక్షి ట్రావెల్స్ (ఒంగోలు) బస్సు నం. ఏఆర్ ఏఆర్ 01 డబ్ల్యూ 5459, ఎన్హెచ్-44 రోడ్డు లో భిక్నూర్ సమీపంలోని సిద్ధిరామేశ్వర నగర్ వద్దకు చేరుకున్న సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో, రోడ్డులోని బ్లాక్‌స్పాట్ వద్ద ఏర్పాటు చేసిన డ్రమ్స్‌ను ఢీకొట్టాడు. ఢీకొట్టిన అనంతరం బస్సు రోడ్డుకు ఎడమ వైపు ఒరిగి ఆగిపోయింది. సమాచారం అందుకున్న భిక్నూర్ ఎస్సై , సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ బతుల రమేష్ (%తీ/శీ% మిర్యాలగూడ) ను డీడీ మిషన్‌తో పరీక్షించగా మద్యం సేవించి వాహనం నడిపినట్టు నిర్ధారించబడింది. బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉండగా, ఎవరికి ఎటువంటి గాయాలు కలగలేదు. అందరూ సురక్షితంగా బయటపడ్డారు. భిక్నూర్ పోలీసులు వెంటనే స్పందించి, ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో తరలించి, అనంతరం ఆ బస్సును సీజ్ చేసి, ట్రావెల్స్ డ్రైవర్‌పై కేసు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ:** ప్రతి ప్రయాణికులు భద్రత నియమాలను పాటించే, బాధ్యతాయుతమైన ట్రావెల్స్/డ్రైవర్లతోనే ప్రయాణించాలి. డ్రైవర్ ప్రవర్తనపై అనుమానం వచ్చిన వెంటనే ట్రావెల్స్ కి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా అనేక ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే అత్యంత నిర్లక్ష్యపు చర్య. డ్రంక్ %డ% డ్రైవ్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ సడలింపు లేదు అన్నారు. ఏ వాహనం నడిపినా మద్యం సేవించి స్టీరింగ్ పట్టడం పూర్తిగా నిషేధంబీ అలా చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రాణాంతకమైందని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా, సురక్షితంగా ప్రయాణించాలన్నారు. ప్రజల భద్రతే మా ప్రాధాన్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మం,భక్తి భావాన్ని పెంపొందించాలి



**సూర్యాపేట, నవంబర్ 16,(అఖండ బూమి న్యూస్):** శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ సనాతన ధర్మం, ప్రజల్లోభక్తి భావాన్ని పెందొందించాలని శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధ దేవాలయాల ధర్మాధికారి ఏం.ఎల్.ఆర్ గుప్తా తెలిపారు.ఆదివారం శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధము గా ఉన్న సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఆదివారం శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన దేవాలయ కమిటీ ఐకమత్యంగా దేవాలయ అభివృద్ధి కి సహకరించాలన్నారు. ఏలాంటి అవినీతి,పక్షపాతం లేకుండా కమిటీ సేవలు అందించాలన్నారు. దేవాలయ గౌరవ సలహా దారులుగా సీనియర్ న్యాయవాది జే.శశిధర్ గౌరవ అధ్యక్షులు గా నూక వెంకటేశం గుప్త అధ్యక్షులుగా బ్రహ్మాండ్ల పల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి గా పబ్బా ప్రకాశరావు కోశాధికారి గా కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు గా పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య కన్వీనర్ గా నరేంద్రుని విద్యాసాగర్ రావు కో కన్వీనర్ గా బోనగిరి విజయ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా యమా వెంకటేశ్వర్లు, గోపారపు రాజు, బ్రాహ్మణుల పల్లి బాలచంద్రుడు సంయుక్త కార్యదర్శులుగా ఉప్పల రమేష్, బ్రాహ్మండ్ల పల్లి దేవిదత్తు, దేవరశెట్టి సోమయ్య మహంకాళి ఉపేందర్ సభ్యులుగా బెలిదే శ్రీనివాస్, బ్రాహ్మణులపల్లి మనోహర్, పుష్పగిరి సేవాదళం సభ్యులుగా రత్నమాల, బి.సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, చింత వెంకన్న, ముదిరెడ్డి లింగారెడ్డి , చేపూరి సంతోష్ రామ్ కుమార్, దేవరశెట్టి శ్రీకాంత్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

## 5వ ఓపెన్ స్టేట్ లెవెల్ నేషనల్ కరాటే,కుంగ్ ఫు టోర్నమెంట్లో సత్తా చాటిన అభ్యాస విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన అభ్యాస స్కూల్ కరెస్పాండెంట్ గుమాస ప్రవీణ్



**బెల్లంపల్లి నవంబర్ 16(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆదివారం అభ్యాస స్కూల్ జరిగిన విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో స్కూల్ కరస్పాండెంట్ గుమాస ప్రవీణ్ మాట్లాడుతూ...ఆదివారం నస్పూర్ సిసి సింగరేణి కళావేదికలో కోల్డ్ బెల్ట్ ఏరియా కరాటే,కుంగ్ ఫు ఆర్గనైజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఐదవ స్టేట్ లెవెల్ నేషనల్ కరాటే,కుంగ్ ఫు టోర్నమెంట్ జరిగిందని, ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదండరాం విచ్చేసారని,ఈ స్టేట్ లెవెల్ టోర్నమెంట్లో అభ్యాస స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారని,అభ్యాస విద్యార్థులు చదువుల్లోనే కాకుండా,క్రీడల్లోనూ కూడా రాణిస్తారని,విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడంలో అభ్యాస స్కూల్ ముందంజలో ఉంటుందని,అయన అన్నారు.ప్రతి రంగంలోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందు వరసలో ఉండే విధంగా చూస్తుందని,ఆదివారం జరిగిన ఐదవ ఓపెన్ స్టేట్ లెవెల్ నేషనల్ కరాటే,కుంగ్ ఫు టోర్నమెంట్ లో అభ్యాస స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారని,20 మంది గోల్డ్,పదిమంది సిల్వర్,నలుగురు బ్రోంజ్ మెడల్స్ సాధించారని,వారికి అభ్యాస స్కూల్ యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. చదువుల్లోనూ,క్రీడల్లోనూ,ఇతర అన్ని రంగాల్లో అభ్యాస స్కూల్ విద్యార్థులు ముందంజలో ఉండే విధంగా యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాస స్కూల్ విద్యార్థులు,కరాటే మాస్టర్ మల్లెపెల్లి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు...

## కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావుకు ఘన సత్కారం

కమ్మ కులం లో పేదలకు అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి.. రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి



**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావును రాజమండ్రిలో జరిగిన కాకతీయ కమ్మ వన సమారాధన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందరిశ్వరి చేతులమీదుగా పోతుల మోహనరావును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మోహన రావు కమ్మ కులంలో పేదవారిని ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని కమ్మ కుల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సహకారంతో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం వచ్చిందని నా పరిధిలో గల ఏ అవకాశం ఉన్న కమ్మ కులం అభివృద్ధికి కమ్మకులంలో పేదవారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల...!!!

మునుగోడు నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చండూరు నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం తస్కానీ గూడెంలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తస్కానికి గూడానికి చెందిన షేక్ లతీఫ్ మున్నాబి దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది... ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాటు తన సొంత నిధులను కొంత సమకూర్చుకొని ఇంటిని పూర్తి చేసుకున్నాడు షేక్ లతీఫ్.. నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న షేక్ లతీఫ్ ఇంటికెళ్లి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు ఎమ్మెల్యే...ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ అధికారులు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, తస్కానీ గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, చండూరు మండలం నాయకులు పాల్గొన్నారు...

## పత్తి విక్రయానికి రైతులు రావద్దు....

జిల్లా కలెక్టర్ సూచన....



**భువనగిరి నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు 17 నుండి బందు పాటిస్తున్న నేపథ్యంలో రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి విక్రయనికి సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ హనుమంతరావు రైతులకు సూచించారు. జన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయానికి రైతులు రావద్దని అన్నారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బందు విరమించిన అనంతరం పత్తి విక్రయానికి రావాలని సూచించారు....

## తెలంగాణ పోరాట వారసత్వానికి నిలువెత్తు నిదర్శనం కొమరయ్య

దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ బీర్ల....



**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ పోరాట వారసత్వానికి నిలువెత్తు నిదర్శనం దొడ్డి కొమరయ్య అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చిన్న రామచర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ నాటి కాసిం రజ్వీ, విసునూరు దొర ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుగా నిలబడి నిజాం నవాబు కాల్పులకు గురయ్యారని గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో శాంతియుతంగా జరిగిన తెలంగాణ పోరాటం సాయుధ పోరాటంలో రూపుదిద్దుతుందని చెప్పారు. దొడ్డి కొమరయ్య పోరాట వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కురుమ సంఘం నేతలు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**గుండాల నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న బోట్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా రాములు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఐక్యతతోనే హక్కులను సాధించుకోవచ్చు....



**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** ఐక్యత ద్వారానే హక్కులను సాధించుకోగలుగుతామని కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు ఆలేరు మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏలుగా కుమ్మర్లు అభివృద్ధికి ఆవడ దూరంలో నిలిచారని అన్నారు. కుమ్మరులు ఐక్యంగా నిలిచి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటె బిక్షపతి, మూడుగుల ఉపేందర్, మోటర్ నరసింహ, వడ్డెరి రాజులు ఆదివారం నాడు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగా పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## ఆగిన లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు....

ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు....




**జనగామ నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా నేడికొండ సమీపంలో ఆగి ఉన్న ఇసుక లారీని ఢీకొట్టిన రాజధాని బస్సు. హనుమకొండ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులలో ఒకరు హైదరాబాదులోని దిండిగల్ కు చెందిన పులమాటి ఓం ప్రకాష్, మరొకరు హనుమకొండకు చెందిన నవదీప్ సింగ్ గా గుర్తించారు. గాయపడిన వారిని చికిత్స కోసం హాస్పిటల్ కు తరలించారు....

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ ఎస్ హెచ్ఓ నరహరి,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారానికి ని రంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేని వారిని సన్మానించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని తెలియజేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులు నేటి సమాజంలో కీలకపాత్రను పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్లు గౌడ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్ష వెంకటరమణ,వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ రావ్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ప్రోగ్రాం ప్రోగ్రాం చైర్మన్ పోల బోయిన సత్యం,రొటీరియన్స్ రాజ నరసింహం,నాగభూషణం,నవీన్, విజయ్,పాత్రికేయులు పాల్గొన్నారు.

## తెలంగాణరాష్ట్ర గేయ రచయిత స్వర్గీయ అందెశ్రీ కోసం రచించిన పాట విడుదల




**బెల్లంపల్లి నవంబర్ 16(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పల్లెటూరి బస్టాండ్ దగ్గర స్థానిక కాంటా ఏరియాలో కవి రచయిత తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత స్వర్గీయ అందెశ్రీకి నివాళులర్పిస్తూ సుధమల్ల వెంకన్న రచించిన అందెశ్రీ పైన పాటను సుధమల్ల క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా సుధమల్ల వెంకట్ రచయిత ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అమురాజుల రాజేశ్వర్ అతిథులుగా టిఆర్జెకెఎస్ పట్టణ అధ్యక్షుడు దినేష్ కుమార్,సరగడ సంపత్ రెడ్డి సీనియర్ కళాకారులు తోగరి శ్రీనివాస్, బొంకూరి రాంచందర్, మిట్టపల్లి మల్లేష్,పోతార్ల లింగయ్య, ఆరేపల్లి ఆనంద్,ఇనుముల రాయమల్లు, భీమ్ కుమార్,బొంకూరి రవి కుమార్ జిడిఆర్ తదితరులు పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్




**ఆలేరు నవంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలును ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడిగిన వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## యనమల సమక్షంలో ఏవీనగరం గ్రామానికి చెందిన వైసీపీ దళిత నేతలు టిడిపి లో చేరిక



**తుని నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యనమల రామకృష్ణ తుని శాసనసభ్యురాలు యనమల దివ్య సమక్షంలో తుని నియోజకవర్గం తొండంగి మండలానికి చెందిన వైసీపీ దళిత నేతలు తెలుగుదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజాగా ఏవీనగరానికి చెందిన సీనియర్ వైసీపీ దళిత నేతలు యనమల నాయకత్వానికి జై కొట్టారు.సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నేతలు దేగల డేవిడ్ రాజు,దేగల కృష్ణ,దేగల ప్రకాష్,బత్తిన కిషోర్,ఇంత సంతోష్ యనమల రామకృష్ణుడు సమక్షంలో టీడీపీలో చేరారు.వీరందరికీ పసుపు కండువాలు వేసిన యనమల టీడీపీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కొయ్యా కేశవ్,కొయ్యా సూరిబాబు బొండాడ బాబ్జీ దేగల సుబ్బారావు,పీర్ల శివ,కడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట




**క్రిష్ణగిరి నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్)** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామ శివారులో ఉన్న చెరువు కట్ట వద్ద శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కంబాలపాడు గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్టపై మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు మాజీ జడ్పిటిసి కెఇ జయన్న మాజీ ఎంపీపీ కెఈ జయమ్మ దంపతులు నూతన ఆలయాన్ని నిర్మించి శ్రీ గంగమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులతో పూజలు చేయించి ప్రతిష్టించారు. శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని కంబాలపాడు,పెనుమాడ,బాపన దొడ్డి,గూడెంపాడు, కోయిలకొండ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన భక్తులకు కేఈ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

# ఎస్.ఐ ఎల్. సంపత్‌కుమార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

**పుల్లల చెరువు, నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** గత నెల "మోంథా" తుఫాన్ ప్రభావంతో పుల్లలచెరువు%-%వెల్దుర్తి రహదారిపై రాత్రి వేళ వరదనీరు బస్సులను ముంచెత్తిన ఘటనలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను రక్షించిన ఎస్.ఐ ఎల్. సంపత్‌కుమార్ ధైర్యసాహసానికి గుర్తింపుగా టీడీపీ నాయకులు ఆదివారం సన్మానం నిర్వహించారు. తుఫాన్ సమయంలో వాగు ఉప్పొంగి రహదారిని మునిగేయగా, ప్రయాణికులతో వెళ్తున్న బస్సులు నీటిలో చిక్కుకున్నాయి. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఎస్.ఐ సంపత్‌కుమార్ చీకటి, వర్షం, ఉద్ధృతమైన వరదనీటిని లెక్కచేయకుండా సుమారు 10 కిలోమీటర్ల దూరం నడకన వేగంగా చేరుకుని హైవే అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే జేసీబీలు, టిప్పర్లు అక్కడికి రప్పించి, చిక్కుకుపోయిన బస్సులను ఒక్కొక్కటిగా లాగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. ఈ విశేష సేవకు గాను ఇటీవల జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రావు అధికార స్థాయిలో సంపత్‌కుమార్‌కు సత్కారం చేయగా, ఆ వార్త తెలిసిన పుల్లలచెరువు టీడీపీ నాయకులు కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం ప్రాణాలపైనే పని చేసిన ఎస్.ఐ




సంపత్‌కుమార్ సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరు. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచే విధంగా ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమైంది. ఇలాంటి గౌరవాలు మరెన్నో అందుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాం," అన్నారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాదరావు, నాయకులు గజ్వలి భాస్కర్‌రావు, ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ, సోమేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమ






**శ్రీశైలం నవంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా హేమమాలిని మరియు వారి శిష్య బృందం, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నం, కంజదళాయతాక్షి, సాంబశివ, శివాష్టకం, అంబాష్టకం తదితర గీతాలకు శ్రీదేవి, లక్ష్మీమేఘన తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ సత్యశ్రావణి నృత్యనికేతన్, రాజమండ్రి వారిచే సంప్రదాయనృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతింభజే, శివతాండవం, ప్రణవం, కాలభైరవాష్టకం, ఓం నమశ్శివాయా తదితర గీతాలకు భార్గవి, కల్యాణి, లక్ష్మి ప్రసన్న,



రమ్యశ్రీ, లలిత, శ్రావణి, చైత్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. మూడవ కార్యక్రమములో భాగంగా శ్రీ బాలరాజరాజేశ్వరీ కూచిపూడి నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయనృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధులు విలేకరులే



## విలేకర్లుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు


**పుల్లల చెరువు అఖండ భూమి నవంబర్ 16 న్యూస్:** జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకుని పుల్లల చెరువు మండలంలోని పత్రిక విలేకర్లకు తెలుగుదేశం పార్టీ పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను సామాజిక అంశాలను, ప్రభుత్వ విధానాలను ముందుగా ప్రజల ముందుకు తీసుకువచ్చేది విలేకరులే అని ఆయన పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వాస్తవ రూపంలో ప్రజల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని అన్నారు.పుల్లల చెరువు మండల అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా విలేకరులు పనిచేస్తున్న విధానాన్ని గోవిందు ప్రత్యేకంగా అభినందించారు. విపత్తుల సమయంలోనైనా, వేడెక్కిన రాజకీయ పరిణామాల్లోనైనా తమ బాధ్యతను మరచిపోకుండా నిజాయితీగా పని చేసే పాత్రికేయులకు సమాజం రుణపడి ఉంటుందన్నారు.సమాజ నిర్మాణంలో నాలుగో స్థంభంగా పత్రికా రంగం కృషి అమూల్యమని పేర్కొన్న గోవిందు ప్రజలకు అండగా, నిజానికి అద్దంగా నిలిచే పత్రికారంగం మరింత బలోపేతం కావాలి. పుల్లల చెరువు మండల విలేకరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకర్లు పాల్గొన్నారు.

# పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను సులభంగా ఇలా బయటకు పంపండి.. ఈ ఆహారాలను రోజూ తీసుకోండి..

మనం తినే ఆహారాలు లేదా తాగే ద్రవాలు ఏవైనా సరే ముందుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతాయి. అనంతరం అక్కడి నుంచి ఆహారం చిన్న పేగులకు చేరుతుంది. చిన్న పేగుల్లో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకుంటుంది. అక్కడ పోషకాలు పోగా మిగిలిన ఆహారం మలంగా మారుతుంది. అనంతరం అక్కడి నుంచి ఆ మలం పెద్ద పేగు ద్వారా బయటకు వస్తుంది. ఇలా జీర్ణ వ్యవస్థ పనిచేస్తుంది. అయితే ఆహార వ్యర్థాలను బయటకు పంపే పెద్ద పేగు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. అందులో ఎలాంటి వ్యర్థాలు పేరుకుపోకూడదు. అలా పేరుకుపోతే మనకు అనేక వ్యాధులు వస్తాయి. పెద్ద పేగులో వ్యర్థాలు పేరుకుపోతే శరీరం విష తుల్యంగా మారుతుంది. దీంతో అనేక రోగాల బారిన పడాల్సి వస్తుంది. కనుక పెద్ద పేగును ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను పలు ఆహారాలు మనకు ఎంతో దోహదం చేస్తాయి. వాటిని రోజూ తీసుకుంటే పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఫైబర్..**

పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఫైబర్ వల్ల మలం గట్టిగా మారకుండా ఉంటుంది. దీంతో అది పెద్ద పేగు నుంచి సులభంగా బయటకు వస్తుంది. కనుక పెద్ద పేగు ఆరోగ్యం కోసం ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ మనకు తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు ఓట్స్, పప్పు దినుసులు, శనగలు, బార్లీ వంటి ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. బ్రౌన్ రైస్, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలను తింటున్నా కూడా ఫైబర్‌ను పొందవచ్చు. అలాగే ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగుకు ఎంతో మేలు జరుగుతుంది. పెరుగు, మజ్జిగ, పులియ బెట్టిన ఆహారాలు, పాలు ఈ జాబితాకు చెందుతాయి. కనుక వీటిని తీసుకుంటుంటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది.



**నీళ్లు..**

ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు లేకుండా చేస్తుంది. ముఖ్యంగా పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీని వల్ల పెద్ద పేగు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పెద్ద పేగు శుభ్రంగా ఉండాలంటే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. నీళ్లను తగినంతగా తాగకపోతే పెద్ద పేగులో వ్యర్థాలు అలాగే ఉండి అవి పేరుకుపోతాయి. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. కనుక నీళ్లను తగినంత మోతాదులో తాగాల్సి ఉంటుంది. పుచ్చకాయలు, తర్బూజాలు, కీరదోస, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వీటి వల్ల పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది.

**సూప్‌లు..**

తరచూ వివిధ రకాల సూప్‌లను ఆహారంలో భాగం చేసుకున్నా మేలు జరుగుతుంది. సూప్‌లను సేవిస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రెండు పూటలా భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవించాలి. ఇది కూడా జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్ట, పేగుల్లో ఉండే వాపులను తగ్గిస్తుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఇవి ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెద్ద పేగు శుభ్రమయ్యేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగును శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

అఖండ భూమి

సోమవారం 17-11-2025





# మంగ్లీ కొత్త సాంగ్.. ఎక్కడ చూసినా అదే వైబ్..

సింగర్ మంగ్లీ సాంగ్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలంగాణ ఫోక్ సాంగ్స్? తో పాపులర్ అయిన ఆమె.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తనదైన వాయిస్ తో వరుస అవకాశాలు దక్కించుకుంటున్న మంగ్లీ.. తెలంగాణకు పల్లె పాటలు, ఫోక్ గీతాలు పాడటంలో ఎక్స్పర్ట్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకు మంగ్లీ పాడని పాట లేదని చెప్పాలి. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన వాయిస్ తో మెస్మరైజ్ చేయడం గ్యారెంటీ ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ను మంగ్లీ తనదైన శైలిలో ఆలపించిన విషయం తెలిసిందే. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రైవేట్ సాంగ్స్ తో సందడి చేసే మంగ్లీ.. ఇప్పుడు మరో ఫోక్ సాంగ్ తో సందడి చేయనుంది. బాయిలోనే బల్లి పలికే అంటూ సాగనున్న పాటను మరో సింగర్ నాగవ్వతో కలిసి మంగ్లీ ఆలపించారు. అందుకు సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మరికొద్ది రోజుల్లో ఫుల్ సాంగ్ విడుదల కానుంది. ఆ సాంగ్ గ్లింప్స్ ఇప్పుడు మామూలు రెస్పాన్స్ సొంతం చేసుకోవడం లేదని చెప్పాలి. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 1.2 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించుకుంది. యూట్యూబ్ ను షేక్ చేస్తున్న గ్లింప్స్.. ఎక్కడ చూసినా సందడి చేస్తూనే ఉంది. ఇన్ స్టాగ్రామ్ లో అయితే అనేక మంది ఆ గ్లింప్స్ కు రీల్స్ చేస్తూ పోస్ట్ చేస్తున్నారు. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. మొత్తానికి బాయిలోనే బల్లి పల్లికే పాట దూసుకుపోతోంది. ముఖ్యంగా సింగర్ మంగ్లీ పాట పాడితే ఆ హుషారు ఎలా ఉంటుందో తెలుసుగా.. ఫోక్ సాంగ్స్ లో హంగామా తెలసుగా.. ఇప్పుడు కూడా సాంగ్ విషయంలో అదే రిపీట్ అయింది. దానికి తోడు మంగ్లీ అదిరిపోయే స్టెప్పులు వేయడంతో.. మరింత ఆకట్టుకునే విధంగా మారింది. ఏదేమైనా ఫుల్ సాంగ్ వచ్చాక మాత్రం ఏ డీజేలో అయినా అదే ప్లే అవ్వడం పక్కా అనే చెప్పాలి. కమల్ ఇస్లావత్ రాసిన ఆ పాటను సురేష్ బొబ్బిలి హుషారెత్తించే ట్యూన్ తో కంపోజ్ చేశారు. శేఖర్ వైరస్ కొరియోగ్రఫీ బాధ్యతలు తీసుకోగా.. దాము రెడ్డి కోస్నం దర్శకుడిగా వ్యవహరించారు. మరి బాయిలోనే బల్లి పలికే కంప్లీట్ సాంగ్ ఎప్పుడు వస్తుందో.. ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఫ్యాన్ మూమెంట్: జక్కన్నతో శృతి!

అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది.



ప్రతి ఒక్కరు ఎవరో ఒకరిని అభిమానిస్తూ ఉంటారు. అది సినిమా ఇండస్ట్రీలో అయినా సరే లేదా ఇతర రియల్ లైఫ్ లో అయినా సరే.. ఇక ఫ్యాన్స్ అనగానే ఎక్కువ గుర్తుకు వచ్చేది సినిమా ఇండస్ట్రీ వారికే. సినిమా ఇండస్ట్రీలో ఉండే ఎంతో మంది హీరో హీరోయిన్లకు,డైరెక్టర్లకు, సింగర్లకు అభిమానులు ఉంటారు. ఇకపోతే సెలబ్రిటీలకు అభిమానులు ఉండడమే కాదు ఆ సెలబ్రిటీలకు కూడా ఫేవరెట్ సెలబ్రిటీలు ఉంటారనడంలో సందేహం లేదు. అలా ఇప్పటికే ఇండస్ట్రీలో ఉండే ఎంతోమంది హీరోలు, హీరోయిన్లు తమ అభిమాన సెలబ్రిటీల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? విషయంలోకి వెళ్తే.. శృతిహాసన్ రీసెంట్ గా రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన సంచారి అనే సాంగ్ ని పాడిన సంగతి మనకు తెలిసిందే. మహేష్ బాబు పాత్రని ఎలివేట్ చేస్తూ సంచారి అనే సాంగ్ ని మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి.. చైతన్య ప్రసాద్ తో అద్భుతంగా రాయించారు. ఈ అద్భుతమైన పాటకి శృతిహాసన్ తన గొంతుతో ప్రాణం పోసింది. అలా సైలెంట్ గా వచ్చిన సంచారి సాంగ్ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో సంచలనం క్రియేట్ చేస్తోంది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే మహేష్ బాబు నటించిన మూవీలో పాట పాడి భాగమైన శృతిహాసన్ తాజాగా రాజమౌళితో ఉన్న ఫోటోలు షేర్ చేసుకొని ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ రాసుకొచ్చింది. అయితే రాజమౌళికి శృతిహాసన్ పెద్ద వీరాభిమానట. అలా ఆయన్ని కలవడంతో ఇది ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ సోషల్ మీడియాలో ఈ ఫోటోని షేర్ చేసి తెగ సంబరపడిపోయింది. ప్రస్తుతం శృతిహాసన్ షేర్ చేసిన ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది శృతిహాసన్ ఈ పోస్ట్ పై కామెంట్లు పెడుతున్నారు.. అలా శృతిహాసన్ తన అభిమాన డైరెక్టర్ ని కలుసుకొని.. ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! శృతిహాసన్ హీరోయిన్ గానే కాకుండా గాయనిగా కూడా ఇండస్ట్రీకి తెలుసు. సినిమాల్లోకి గాయనిగా ఎంట్రీ ఇచ్చిన శృతిహాసన్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఒకప్పుడు వరుస ఫ్లాప్ లతో ఐరన్ లెగ్ హీరోయిన్ గా పేరు సంపాదించిన ఈ ముద్దుగుమ్మ.. గబ్బర్ సింగ్ మూవీతో స్టార్డం సంపాదించింది.ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో రాణిస్తున్న శృతిహాసన్.. చాలా రోజుల తర్వాత ఎస్ఎస్ఎంబి 29 మూవీ కోసం సంచారి అనే సాంగ్ పాడి మరొకసారి సింగర్ గా అవతారం ఎత్తింది. ఈ పాటకి అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు శృతిహాసన్ వాయిస్ ని పొగుడుతున్నారు. శృతిహాసన్ రీసెంట్ గానే రజినీకాంత్ నటించిన కూలీ మూవీలో కీ రోల్ పోషించింది.



## అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు.
ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు.

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్దమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! రేసులో ఇంకా వెనుకబడే: అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జటాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.



# సంతాన ప్రాప్తిరస్తు పబ్లిక్ టాక్ ఏంటి..?




వందల కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించే స్టార్ సినిమాలే కాదు వెరైటీ కంటెంట్ తో వచ్చే చిన్న సినిమాలు అదే లో బడ్జెట్ సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రధానంగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలనే ప్లాన్ తో వచ్చే సినిమాలకు ఎక్కువ స్కోప్ దొరుకుతుంది. అందుకే చిన్న సినిమాలన్నీ ప్రధానంగా కామెడీని బేస్ చేసుకునే చేస్తుంటారు. ఈ విధంగానే లాస్ట్ వీక్ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వచ్చి సక్సెస్ అందుకుంది. ఈ వారం మరో సినిమా సంతాన ప్రాప్తిరస్తు సినిమా వచ్చింది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ దగ్గర నుంచి మిశ్రమ స్పందన వచ్చిన ఈ సినిమాకు పబ్లిక్ ఒపీనియన్ ఎలా ఉందో చూద్దాం.. ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు.. సంజీవ్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో విక్రాంత్, చాందిని చౌదరి లీడ్ రోల్స్ లో నటించారు. సినిమా టైటిల్ కు తగినట్టుగానే పిల్లలు పుట్టరనే ప్రాబ్లం ఉన్న హీరో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాక వచ్చే సమస్యలతోనే ఈ సినిమా కథ కథనం నడుస్తుంది. ఐతే ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్నాయని రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ వీక్ ఆడియన్స్ ని మెప్పించేలా ఉందని ఆడియన్స్ రియాక్షన్ ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్ ఓ సినిమాను బాగుంది అంటే అది కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఐతే ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎక్కువగా ఎంటర్టైనింగ్ గా ఉంది కాబట్టి సంతాన ప్రాప్తిరస్తు సినిమాకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ఉంది. పోటీగా వచ్చిన సినిమాలు వెరైటీ కథ కావడంతో ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, ఎంటర్టైన్మెంట్ ప్రధానంగా సంతాన ప్రాప్తిరస్తు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఐతే సినిమాలో అక్కడక్కడ కాస్త ట్రాక్ తప్పినా వారు పెట్టిన టికెట్ కి వర్త్ వాచింగ్ అనిపించేలా ఈ సినిమా ఉందని అంటున్నారు. అంతేకాదు సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్స్ కూడా సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు ప్లస్ అయ్యాయి. సినిమాలో లీడ్ పెయిర్ తో పాటు వెన్నెల కిషోర్ కామెడీ, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం కూడా బాగా ఎంటర్టైన్ చేశారు. క్లైమాక్స్ లో ఎమోషన్ అయితే వర్క్ అవుట్.. ఇక సినిమాకు ఏదైతే బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ కూడా ఎమోషనల్ గా కొంతమేరకు ఆడియన్స్ ని మెప్పించింది. అందుకే సంతాన ప్రాప్తిరస్తు ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ కోరుకునే ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయిస్ అయ్యే ఛాన్స్ ఉందని ఆడియన్స్ చెబుతున్నారు. ఐతే సినిమాలో కొన్ని విషయాల్లో అక్కడక్కడ గాడి తప్పినా ఓవరాల్ గా ఏదైతే మేకర్స్ అనుకున్నారో దాని వరకు ఐతే బెటర్ అవుట్ పుట్ ఇచ్చారని ప్రేక్షకుల స్పందన వస్తుంది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ రివ్యూ రేటింగ్ ఎలా ఉన్నా కూడా ఆడియన్స్ కు మాత్రం ఇదొక వన్ టైం వాచబుల్ ఎంటర్టైనింగ్ సినిమాలాగా వారు చెబుతున్నారు. అఫ్కోర్స్ సినిమాలో కొన్ని ట్రాక్ తప్పినా ఇంకాస్త బెటర్ స్క్రీన్ ప్లే ఉండి ఉంటే యునానిమస్ గా హిట్ టాక్ వచ్చే ఛాన్స్ ఉండేది.

# బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా?

టాలీవుడ్ యంగ్ హీరోలు, బావా బావమరుదులు శర్వానంద్, రామ్ ప్రస్తుతం తమ అప్ కమింగ్ మూవీలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇద్దరూ బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మంచి విజయం సాధించి గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. అందుకు గాను కొత్త చిత్రాల కోసం బాగా కష్టపడుతున్నారు. అందులో భాగంగా ఇప్పుడు రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా.. శర్వానంద్ బైకర్ మూవీలతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలే ఉన్నాయి. ఆయా చిత్రాల మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే ఇప్పుడు శర్వా, రామ్ రిస్క్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. వారిద్దరి సినిమాలు రెండూ కూడా అఖండ 2 తాండవం రిలీజ్ అయిన దగ్గర్లోనే విడుదల కానున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకాకు కాస్త గ్యాప్ అయినా ఉన్నా.. బైకర్ మూవీ అఖండ 2 వచ్చిన నెక్స్ట్ డేనే రానుంది. నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటిస్తున్న అఖండ-2.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకుంది. ఇప్పటికే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ అవ్వగా.. డిసెంబర్ 5వ తేదీన పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అక్కడికి వారం ముందు నవంబర్ 28వ తేదీన ఆంధ్రా కింగ్ తాలూకా విడుదల అవ్వనుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! దీంతో అనుకున్నట్లు అఖండ-2 మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయితే కచ్చితంగా రామ్ మూవీపై ఎఫెక్ట్ పడుతుంది. ఒకవేళ ఆంధ్రా కింగ్ తాలూకా హిట్ అయినా కూడా అఖండ-2 వచ్చాక సినీ ప్రియుల దృష్టి అటు మల్లుతుంది. అందుకే థియేట్రికల్ రన్ పై ప్రభావం పడనుంది. వారం వరకు ఓకే అయినా ఆ తర్వాత వసూళ్లు తగ్గుతాయి. అదే సమయంలో బైకర్ మూవీ డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ కానుంది. అఖండ సీక్వెల్ ముందు ఆ సినిమా తట్టుకోవాలంటే అదిరిపోయే టాక్ రావాలి. ఎందుకంటే అఖండకు పోటీగా రిలీజ్ అవ్వడమంటే మామూలు విషయం కాదు. బైకర్ వసూళ్లపై కచ్చితంగా ప్రభావం ఉంటుంది. అందుకే రామ్, శర్వా రిస్క్ చేస్తున్నారని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో.. బావ బావమరుదులు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకుంటారో వేచి చూడాలి.





Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559